DATE: 22-04-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 21

పేజీలు - 08
వెల: రూ 5/-

శుక్రవారం 22 ఏప్రిల్, 2022



నగరానికి నలువైపులా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు ఆస్పత్రుల నిర్మాణానికి రూ. 2,679 కోట్లు కేటాయింపు 5లో



కేంద్ర నిధులపై కేటీఆర్ అసత్యాలు మోదీని విమర్శించే స్థాయి నీది 5లో

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



### కొత్త వేరియంట్‌పై

# అనవసర భయాలు

### మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు

## అప్పటి వరకు అందరూ జాగ్రత్తలు పాటించాల్సిందే

న్యూఢిల్లీ,ఏప్రిల్21 : దేశంలో థర్డ్‌వేవ్ ముగిసి సాధారణ పరిస్థితులు నెలకొంటున్న వేళ మరో వేరియంట్ మళ్లీ భయపెడుతోంది. దీనిని ఫోర్త్‌వేవ్ అంటూ భయపడుతున్నారు. ఒమిక్రాన్‌కు మరింత మార్పు చెందిన మ్యుటేషన్‌గా గుర్తించారు. ఇటీవల ఢిల్లీ తదితర ప్రాంతాల్లో కేసులు పెరగగడం కూడా ఆందోలన కలిగిస్తోంది. అత్యంత ప్రమాదకరమైన వేరియంట్‌గా భావిస్తున్న కరోనా కొత్త వేరియంట్ ఇప్పుడు వణికిసోంది. ఈ వేరియంట్ కేసులు భారత్‌లోనూ క్రమంగా పెరుగుతుండటంపై సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. కరోనా కొత్త వేరియంట్ ఒమైక్రాన్ ప్రమాదకరమైనదే అయినా పెద్దగా మరణాలు సంభవించలేదు. దీంతో థర్డ్‌వేవ్ ముగిసింది. అయితే ఇప్పుడు కేసులు పెరగడంతో దేశంలో మరోసారి కలకలం మొదలైంది. మళ్లీ కరోనా సీజన్ మొదలైందనిపిస్తోంది. మరోవైపు, వ్యాక్సినేషన్ పక్రియ వేగవంతమైంది. ఇవన్నీ చూసి మనం థర్డ్ వేవ్ ముప్పు నుంచి బయటపడ్డామనుకునే లోపు ఫోర్త్‌వేవ్ రావడం - మిగతా 2లో

### వరంగల్ గడ్డపై తెలంగాణ..

# ఆత్మగౌరవ పోరాటం

- ప్రజలంతా రాహుల్ సభను విజయవంతం చేయాలి
- అధికారులు సభను అంతరాయం కలిగిస్తే ఊరుకునేది లేదు
- మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి వెల్లడి
- 111జీవో రద్దుతో జంట జలాశయాలకు ముప్పు
- రియల్ వ్యాపారులకు మేలుచేసేందుకే జీవో రద్దు
- కేసీఆర్ తీరుపై మండిపడ్డ టీపీసీసీ చీఫ్ రేవంత్
- జీవో రద్దుపై హైపవర్ కమిటీ నివేదిక బయటపెట్టాలన్న శ్రవణ్

వరంగల్,ఏప్రిల్21: వరంగల్ గడ్డపై తెలంగాణ ఆత్మగౌరవాన్ని చాటుతామని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. వరంగల్ సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కెసిఆర్, టిఆర్ఎస్‌లు ఎప్పుడు ఇబ్బంది వచ్చినా వరంగల్ సభలు నిర్వహించేవారని అన్నారు. టిఆర్ఎస్ గతంలో నిర్వహించిన సభకన్నా అధికంగా జనం వచ్చేలా సభను నిర్వహించి తీరుతామన్నారు. పోలీసులు అధికారులుగా వ్యవహరించాలని అన్నారు. సభకు ఆటంకం కల్పించే చర్యలకు దూరంగా ఉండాలన్నారు. రానున్న 12 నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, అప్పుడు మేము అవినీతి అక్రమాలకు పాల్పడ్డ వారిని కచ్చింతంగా చర్చలు తీసుకుంటామన్నారు. అతిగా వ్యవహరించే అధికారులకు మిత్తితో చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇది తెలంగాణ గర్జన అన్నారు. ఇంద్రవెల్లి సభలో 25 కిలోమీటర్ల దూరంలో ఆపి మోసం చేశారని అన్నారు. రానున్న 12 నెలల కాలంపాటు నిద్రపోయేది లేదని,కెసిఆర్‌ను నిద్రపోనీయ మని కూడా రేవంత్ హెచ్చరించారు. సభను సజావుగా సాగేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. తెలంగాణ బిడ్డలు ఇక్కడ ఆత్మగౌరవాన్ని చాటడానికి వస్తున్నారని అన్నారు. తప్పకుండా విజయంచేయాలన్నారు. మే 6న వరంగల్‌లో నిర్వహించనున్న రైతు - మిగతా 2లో



### దేశంలో నెమ్మదిగా పెరుగుతున్న

# కరోనా కేసులు

### ప్రజల్లో ఫోర్త్‌వేవ్ ఆందోళనలు మొదలు

- అప్రమత్తంగా ఉండాలన్న వైద్యారోగ్య శాఖ
- ముందస్తు చర్యలకు దిగిన పలు రాష్ట్రాలు
- దేశ రాజధానిలో మళ్లీ కరోనా కేసుల పెరుగుదల
- కఠిన నిబంధనలు అమలు చేస్తున్న అధికారులు

న్యూఢిల్లీ,ఏప్రిల్21: దేశంలో కరోనా కేసులు నెమ్మదిగా పెరుగుతున్నాయి. ఫోర్త్ వేవ్ మొదలైనట్లు కనిపిస్తోంది. గడచిన 24 గంటల్లో దేశంలో కొత్తగా 2,380 కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాగా 56 మంది మృతి చెందారు. 1231 మంది చికిత్స నుంచి కోలుకుని డిశ్చార్జ్ అయ్యారు. ప్రస్తుతం 13,433 యాక్టీవ్ కేసులు ఉన్నాయి. దేశంలో ఇప్పటి వరకు 4,30,49,974 కరోనా - మిగతా 2లో

### జహంగీర్‌పురి ఆక్రమణల తొలగింపు

# ఆపాల్సిందే

- మరోమారు ఉత్తర్వులు ఇచ్చిన సుప్రీం ధర్మాసనం
- విచారణ రెండువారాలకు వాయిదా



న్యూఢిల్లీ,ఏప్రిల్21: దేశ రాజధాని నగరంలోని జహంగీర్‌పురిలో చట్టవిరుద్ధ ఆక్రమణల తొలగింపును ఆపాలని సుప్రీం ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు ఆపాలని సుప్రీంకోర్టు గురువారం ఆదేశించింది. బుధవారం జారీ చేసిన తాత్కాలిక ఆదేశాలను ఉత్తర ఢిల్లీ నగరపాలక సంస్థ - మిగతా 2లో

### జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో ప్రశ్నపత్రం ఒక్క రోజు ముందే

# విద్యార్థుల చేతికి




మల్యాల ఏప్రిల్ 21 (ప్రజా మంటలు) : సంవత్సరాంత పరీక్షల నిర్వహణలో లోపం ఎవరిదైనా చురుకైన విద్యార్థులు నష్టపోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వెలిబుచ్చుతు న్నారు. గత ఐదు రోజులుగా జరుగుతున్న పాఠశాలల వార్షిక పరీక్షల ప్రశ్నాపత్రాలు ఒక రోజు ముందే మల్యాల మండలంలో వాట్సప్ లో విద్యార్థులకు చేరడం కలకలం సృష్టించింది. రాష్ట్ర ప్రభుత్వం ఒకటవ తరగతి నుండి 9 తరగతి వరకి ఈనెల 16 నుండి వార్షిక పరీక్షలు నిర్వహిస్తుంది. అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలకి జిల్లాలోని డిసిఈబి నుండి ప్రశ్నపత్రాలు సరపరా అవుతాయి. మండల ఎంఈవో కార్యాలయం నుండి పరిక్షలకు ఒక్కరొజు ముందు మండలంలోని - మిగతా 2లో



## రెండురోజుల పర్యటనకు భారత్ చేరుకున్న బోరిస్

- అహ్మదాబాద్‌లో ప్రధానికి ఘనంగా స్వాగతం
- సబర్మతి ఆశ్రమ సందర్శన.. గాంధీకి నివాళి
- సబర్మతి సందర్శన అదృష్టంగా పేర్కొన్న బ్రిటన్ ప్రధాని

గాంధీనగర్,ఏప్రిల్21: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా అహ్మదాబాద్ చేరుకున్న బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్.. సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించారు. మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళి అర్పించారు. మహాత్మాగాంధీ రచించిన గైడ్ టు లండన్ అనే పుస్తకాన్ని ఆశ్రమ నిర్వాహకులు బోరిస్ జాన్సన్‌కు అందదేశారు. అలాగే గాంధీ శిష్యురాలు మీరాబెన్ ఆత్మకథ 'ద స్పిరిట్స్ పిల్‌గ్రిమేజ్' పుస్తకాన్ని కూడా అందజేశారు. - మిగతా 2లో

### గుజరాత్‌కు లోకో రైలు ప్రాజెక్టు

# తెలంగాణకు మొండిచేయా ?

### కేవలం ఉత్తరాది రాష్ట్రాల్లోనే ఏర్పాటు చేస్తారా...?

- వివక్షత విడనాడి, రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయండి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్




హైదారాబాద్ ఏప్రిల్ 21 (ప్రజా మంటలు) : రైల్వే సంబంధిత ఉత్పత్తి కేంద్రాన్ని నెలకోల్పడంలో కానీ, రైల్వే ప్రాజెక్టులను మంజూరు చేయడంలో కానీ, రైల్వే లైన్ల పునరుద్దరణలో కానీ తెలంగాణ రాష్ట్రం పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వివక్షత చూపుతోందని, సవతి తల్లి ప్రేమ ప్రదర్శిస్తోందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ ఆరోపించారు. ఉత్తర, దక్షిణ భారతదేశ రోడ్డు, రైల్వే మార్గాలకు తెలంగాణ రాష్ట్రం ప్రధాన బిందువుగా ఉందని, ఇంతటి కీలక్ష జంక్షన్ అయిన తెలంగాణ - మిగతా 2లో

## ప్రజానాడి






# సివిల్ సర్వెంట్లు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలి

- సమాజహితాన్ని వీడకుండా పనిచేయాలి
- మీరు మాత్రం రిటైర్ అయ్యే వరకు ఉంటారు
- సివిల్ సర్వెంట్లకు ఉద్బోధించిన ఉపరాష్ట్రపతి వెంకయ్య

హైదరాబాద్,ఏప్రిల్21: భారతదేశాన్ని నాలుగు ప్రధాన సవాళ్లు వేధిస్తున్నాయని ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. పేదరికం, ఆర్థిక సామాజిక అసమానతలు, నిరక్షరాస్యతతో భరతమాత తల్లడిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశాన్ని ముందుకు నడిపించాల్సిన బాధ్యత ముఖ్యంగా అధికారులదేనని ఉద్ఘాటించారు. ప్రజాప్రతినిధుల కంటే అధికారులకే ఎక్కువ బాధ్యత ఉండాలన్న వెంకయ్య.. వ్యవస్థ, ప్రజలకు వారు జవాబుదారీతనం వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో జరిగిన నేషన్ సివిల్ సర్వీస్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకయ్య నాయుడు - మిగతా 2లో

## కొత్త వేరియంట్‌పై
# అనవసర భయాలు

మొదటిపేజీ తరువాయి..

ఆందోళన కలిగించే అంశమే. అయితే దాని గురించి అప్పుడే అతిగా భయపడటం మంచిది కాదని, మాస్కులు ధరించి ఎదుర్కోవచ్చని అంటున్నారు. దాని తీవ్రతపై ఇంకా శాస్త్రీయ స్పష్టత రాకపోవడంతో పాటు.. లక్షణాలను నిర్ధారించాల్సి వుంది. ప్రస్తుతం శాస్త్రవేత్తలు ఆ పనిలోనే ఉన్నారు. త్వరలోనే కొత్త వేరియంట్‌పై అధికారికంగా స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇది చాలా వేగంగా వ్యాపిస్తుందని, వ్యాక్సిన్లు కూడా దీని ముందు పనిచేయవని..ఇలా రకరకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అన్నీ నిరాధారమైన వార్తలే. శాస్త్రవేత్తలకే ఇంకా దీని గురించి పూర్తిగా తెలియదు. సోషల్ మీడియాలో మాత్రం అంతా వైరాలజిస్టుల్లా మాట్లాడుతున్నారు. మరోవైపు, జనం కరోనా గురించి పట్టించుకోవటమే మానేశారు. ముఖానికి మాస్కులు ధరించే వారు కరువయ్యారు. భౌతిక దూరం అనేది కనిపించట్లేదు. పండుగలు.. శుభకార్యాలలో గుంపులు గుంపులుగా గుమికూడుతున్నారు. అత్యధిక మ్యుటేషన్లు కలిగిన ఈ వేరియంట్‌పై అనేక రకాల వార్తలు వస్తున్నాయి. మనం మూడుసార్లు కరోనాను ఎదుర్కొన్నాం. మొదటి సారి అత్యంత పగడ్బందీగా మహమ్మారిని కట్టడిచేశాం. కానీ, సెకండ్ వేవ్‌లో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. థర్డ్‌వేవ్‌లో ప్రజలు కూడా గట్టిగానే ఎదుర్కొన్నారు. మహమ్మారి పునరాగమనం విషయంలో సంసిద్ధత కొరవడింది. పాలకుల అతి విశ్వాసానికి సామాన్యులు బలయ్యారు. గత అనుభవం రీత్యా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ముందే అప్రమత్తం కావాలి. అలాగే ఈ వేరియంట్ తీవ్రతను అర్థం చేసుకోవడానికి ఇంకా కొంత సమయం పడుతుందని అంటోంది. కాబట్టి టీకాల విషయంలో అనుమానాలు వీడాలి. బాధ్యతారాహిత్యం అంతకన్నా మంచిది కాదు. కొవిడ్ నియమాలు పాటిస్తే ముప్పు నుంచి బయటపడవచ్చని భారత ప్రభుత్వం చెపుతోంది. కాబట్టి భయాలు వీడి జాగ్రత్తలు పాటించాల్సి ఉంది.

# సివిల్ సర్వెంట్లు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి..

హాజర్యారు. ఆల్ ఇండియా సర్వీసెస్‌ఆఫీసర్ ట్రైనీలను ఉద్దేశించి ప్రసంగించారు. నాయకుల కంటే అధికారులకే బాధ్యతలు ఎక్కువ ఉండాలన్నారు. ప్రజాప్రతినిధులకంటే అధికారులకే ప్రజాప్రతినిధులు ఐదేళ్లకోసారి మారుతారు కానీ.. కార్యనిర్వాహకవర్గం శాశ్వతమైందని అన్నారు. వ్యవస్థ, ప్రజలకు జవాబుదారీతనం వహించాల్సింది అధికారులేనని పేర్కొన్నారు. యువ సివిల్ సర్వెంట్లు వృత్తిపరమైన నైపుణ్యాలు పెంచుకుంటూ అవకాశాలు అందిపుచ్చుకోవాలి. సమాజంలో అట్టడుగున ఉన్న ప్రజల శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని పనిచేయాలి. ప్రజాస్వామ్య భారతదేశంలో కార్యనిర్వాహక వ్యవస్థ మూడో మూల స్థంభం. ప్రజలు, సమాజం, రాష్ట్రం, దేశం ప్రయోజనాల దృష్ట్యా సివిల్ సర్వెంట్లు సరైన మార్గంలో పనిచేయాలి. రాజకీయ పార్టీల నేతలు ఐదేళ్లకోసారి ప్రజల వద్దకు వెళ్ళి తీర్పు కోరతారు. అదే సివిల్ సర్వెంట్లు పదవీ విరమణ వరకు సుదీర్ఘకాలం వివిధ హోదాల్లో పనిచేయాల్సి ఉంటుంది. ప్రతి సివిల్ సర్వెంట్ నీతి, నిజాయితీ, నిర్భయంగా విధులు నిర్వహించాలి. దస్త్రాలపై సంతకాలు పెడుతూ సివిల్ సర్వెంట్లు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆ నిర్ణయం, ప్రతి దస్త్రం ఒక జీవితం, సమాజం, దేశం కావచ్చు... కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. ప్రతి సివిల్ సర్వెంట్ నిర్భయంగా డైనమిక్ నిర్ణయాలు తీసుకోవాలి. రాజకీయ జోక్యం, నేతల ఒత్తిళ్ల పట్ల దూరంగా ఉండాలి. చట్టానికి లోబడి నిబద్ధతతో పనిచేయాలన్నారు. ఎంతో కష్టమైన పోటీని తట్టుకుని సివిల్ సర్వీసెస్‌కు ఎంపిక అవుతున్న యువత.. ఎట్టి పరిస్థితుల్లోనూ తాము నమ్మిన సిద్ధాంతాలను వదిలిపెట్టకూడదని సూచించారు. శరవేగంగా భారతదేశం అభివృద్ధి చెందుతున్నా లింగ వివక్ష కొనసాతుండటం దురదృష్టకరమని వాపోయారు. ప్రపంచవ్యాప్తంగా అనూహ్యంగా వాతావరణ మార్పులు కూడా ఓ సవాల్. ఆ సవాళ్లు తీవ్రంగా తీసుకుని అధిగమించేందుకు సివిల్ సర్వెంట్లు కృషి చేయాలి.



## దేశంలో నెమ్మదిగా పెరుగుతున్న
# కరోనా కేసులు

మొదటిపేజీ తరువాయి..

కేసులు నమోదు అయ్యాయని, 5,22,062 మంది మృతి చెందగా.. 4,25,14,479 మంది కోలుకున్నట్లు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. దేశంలో కొవిడ్ ఫోర్త్‌వేవ్ రాలేదని అయినా ముందస్తు చర్యలు పాటించాల్సిందేనని వైద్య ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది. మాస్కులు ధరించడం, భౌతిక దూరం పాటించడం తప్పనిసరిగా పేర్కొంది. ఇదిలావుంటే కేసుల పెరుగుదలతో పలు రాష్ట్రాలు మళ్లీ అప్రమత్తం అవుతున్నాయి. తగిన



జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. కర్నాకట ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అంతా జాగ్రత్తలు పాటించాలని వైద్యారోగ్య శాఖ మంత్రి సుధాకర్ తెలిపారు. అర్హత కల్గినవారంతా బూస్టర్‌డోసు వేసుకోవాలని పిలుపునిచ్చారు. దేశంలో ఢిల్లీతోపాటు పలుచోట్ల కొవిడ్ కేసులు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక సమీక్ష జరిపి మార్గదర్శకాలను సూచిస్తామన్నారు. 29-30 లక్షలమంది రెండోడోసు వేసుకోవాల్సి ఉందన్నారు. బెంగళూరు, మంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయాలపై నిరంతర పర్యవేక్షిస్తామని తెలిపారు. 12 ఏళ్లు పైబడినవారందరికీ టీకాలపై చైతన్యం తీసుకురావాలన్నారు. 25 ఏళ్లు పైబడినవారు ఎవరైనా ఎన్నికల్లో పోటీ చేయవచ్చునని, స్వామిజీలు మినహాయింపు కాదన్నారు. కేసీ జనరల్ ఆసుపత్రిలో తల్లీబిడ్డల ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామన్నారు. ఇదిలావుంటే దేశంలో ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, హర్యానా, మిజోరామ్, మహారాష్ట్ర తదితర రాష్టాల్లో మళ్ళీ కరోనా వైరస్ వ్యాప్తి అధికమవుతున్న పరిస్థితుల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని తమిళనాడు ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి జె.రాధాకృష్ణన్ జిల్లా కలెక్టర్లకు లేఖ రాశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 235 మంది కరోనా బాధితులు మాత్రమే ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని, 38 జిల్లాలకు గాను 30 జిల్లాల్లో కరోనా కేసులు లేవని తెలిపారు. ఉత్తరాదిలో విపరీతంగా కరోనా కేసులు పెరుగుతున్న కారణంగా అక్కడి నుంచి రాష్ట్రానికి వచ్చేవారి ద్వారా వైరస్ వ్యాపించే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతానికి ఆరోగ్య సిబ్బంది ద్వారా జిల్లా కలెక్టర్లు తీవ్ర నిఘా ఏర్పాటు చేయాలని, అవసరమైతే ముందుజాగ్రత్త చర్యగా ఆస్పత్రుల్లో కరోనా బాధితులకు గతంలా ప్రత్యేక వార్డులను సిద్ధం చేయాలని సూచించారు. అదే సమయంలో ఆయా జిల్లాల్లో వ్యాక్సిన్ వేసుకోనివారిని, మొదటి డోస్ వేసుకుని రెండో డోస్ వేసుకోనివారిని వ్యాక్సిన్ శిబిరాలకు తరలించి టీకాలు వేసేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కరోనా వైరస్ వ్యాప్తి మళ్లీ పెరగకుండా ప్రజలంతా తప్పకుండా ముఖాలకు మాస్కులు ధరించాలని ఆరోగ్యశాఖ మంత్రి ఎం.సుబ్రమణ్యం కోరారు. సైదాపేట బస్‌డిపోవద్ద రవాణా కార్మికుల రెస్ట్‌రూమ్‌ను బుధవారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత నెల రోజులుగా కరోనా కేసుల సంఖ్య యాభైకి తక్కువగా నమోదవుతున్నాయని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ఉత్తరాది రాష్ట్రాల్లో కరోనా వైరస్ విజృంభిస్తోందని, ఈ పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా వ్యహరించాల్సిన అవసరం ఉందని, ఆ మేరకు తప్పనిసరిగా మాస్కులు ధరించాలన్నారు. రాజధాని ఢిల్లీలో కరోనా కేసులు మరోసారి పెరిగాయి.

కొత్త కేసులు, యాక్టివ్ కేసులు, పాజిటివిటీ రేటు పెరగడంతో ఆందోళన వ్యక్తమౌతుంది. దేశంలో రోజువారీ కేసుల సంఖ్య మళ్లీ 2 వేలు దాటింది. గత 24 గంటల్లో 2 వేల 380 కొత్త కేసులొచ్చాయి. యాక్టివ్ కేసులు 13 వేల 433కి పెరిగాయి. నిన్నటి కంటే ఎక్కువగా మరణాలు నమోదయ్యాయి. కరోనాతో మరో 56 మంది చనిపోయారు. కరోనా కేసులు పెరుగుతుండటంతో ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బహిరంగ ప్రాంతాల్లో ప్రజలు మాస్కులు ధరించడాన్ని తప్పని సరి చేసింది. ఎవరైనా దీన్ని ఉల్లంఘిస్తే 500 రూపాయల జరిమానా విధిస్తామని తెలిపింది. నిన్న నిర్వహించిన ఢిల్లీ విపత్తు నిర్వహణ సంస్థ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు అధికారులు. పాఠశాలలు తెరిచి ఉంచాలనే డిసీషన్ తీసుకున్నారు. ఢిల్లీలో ఈ ఏడాది జనవరి-మార్చి మధ్య కరోనాతో చనిపోయిన వారి శాంపిళ్లలో 97 శాతం ఒమిక్రాన్ వేరియంట్ ఉన్నట్లు తేలింది. ఈ మేరకు మహమ్మారితో చనిపోయిన వారికి సంబంధించిన 578 శాంపిళ్లను జన్యుక్రమ పరిశీలనకు పంపించగా వారిలో 560 మంది ఒమిక్రాన్ బారిన పడినట్లు తేలింది.

## వరంగల్ గడ్డపై తెలంగాణ..
# ఆత్మగౌరవ పోరాటం

మొదటిపేజీ తరువాయి..

సంఘర్షణ సభలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ సభకు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరుకానున్నారు. మే 6 మధ్యాహ్నం 2గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకోనున్న రాహుల్ అక్కడి నుంచి హెలికాప్టర్ లో వరంగల్ వెళ్లనున్నారు. కాకతీయ యూనివర్సిటీ నుంచి ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించ నున్నారు. సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 8గంటల వరకు రాహుల్ గాంధీ సభ జరగనుంది.
మే 6న రాహుల్ గాంధీ సభ నేపథ్యంలో హనుమకొండ ఆర్ట్స్ కాలేజీ వద్ద సభాస్థలిని టీపీసీసీ నేతలు పరిశీలించారు. టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే సీతక్క, టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదిలావుంటే తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఇప్పటికే 30 శాతం రైతులు తక్కువ ధరకు ధాన్యం అమ్ముకున్నారని చెప్పారు. ప్రభుత్వం మద్దతుధరతో ధాన్యం కొనాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే ధాన్యం అమ్ముకున్న రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. రేవంత్‌రెడ్డిపై మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు సరికాదని పేర్కొన్నారు. కేటీఆర్ ఎక్కడ ఉద్యమం చేశారో చెప్పాలనికోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. చారిత్రక జంట జలాశయాలను కాపాడాల్సిన ప్రభుత్వమే దానిని ఉనికికి ప్రమాదకారిగా మారిందని టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి అన్నారు. మోసగాడి మరో మోసం 111 జీవో రద్దు అంటూ ట్విటర్ వేదికగా రేవంత్ పేర్కొన్నారు. ఈ జీవోపై 2007లో హైకోర్టు స్టే విధించిన విషయాన్ని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. హైకోర్టు ఆదేశాలకు భిన్నంగా 69 జీవో చెల్లదని ఆయన స్పష్టం చేశారు. కేటీఆర్ రియల్ ఎస్టేట్ మాఫియా కోసమే ఈ డ్రామా అని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వారికి అండగా నిలిచే క్రమంలో జివో రద్దు కుట్రకు తెరలేపారని అన్నారు. దీనిపై ప్రజలు తిరుగుబాటు చేయాలన్నారు. లేకుంటా హైదరాబాద్ జలాశయాలు మురికికూపాలు కాగలవని అన్నారు. ఇదిలావుంటే కేటీఆర్ ఫ్రస్టేషన్‌తో ప్రజా సమస్యలపై చర్చ రాకుండా తిట్ల మీదే చర్చ వచ్చేలా మాట్లాడారని ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ ఆరోపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి 3 లక్షల కోట్ల పైచిలుకు ఇస్తే.. ఒక కోటి ఆరవై లక్షలు మాత్రమే తెలంగాణకు ఇచ్చిందని టీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యానించడం ఏంటని, అవి టీఆర్ఎస్, బీజేపీ పైసలు కాదు..ప్రజలు కట్టిన టాక్స్‌లు.. అని ఆయన మండిపడ్డారు. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సింది తిట్ల పురాణం రాజకీయం ఏంటని ఆయన ప్రశ్నించారు. 111 జీవోపై 2016 లో హైపవర్ కమిటీని ఏర్పాటు చేశారని, ఆ కమిటీ రిపోర్ట్ 31 మార్చి 2022 రిపోర్ట్ ఇచ్చినట్టు జీవో తెలిపారన్నారు. 111జీవోపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. జీవో 111పై హైపవర్ కమిటీ ఇచ్చిన నివేదికను బహిర్గతం చేయాలని దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. 111జీవోపై 2016లో హైపర్ కమిటీ ఏర్పాటు చేయగా.. 2022 మార్చి 31న కమిటీ రిపోర్టు ఇచ్చినట్లు ప్రభుత్వం జీవోలో తెలిపింది. అయితే ఆ రిపోర్టులో పొందుపరిచిన అంశాలను బహిర్గతం చేయాలని అన్నారు. జీవో రద్దుతో నగరంలోని జంట జలాశయాలు కూడా మరో హుస్సేన్ సాగర్ లా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రాష్ట్రంలో నాయకులు ప్రజా సమస్యలపై చర్చించకుండా.. తిట్ల రాజకీయాలు నడుపుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం మేకిన్ ఇండియా పేరుతో చైనా కంపెనీలకు కాంట్రాక్టులు కట్టబెడుతోందని దాసోజు ఆరోపించారు.

## రెండురోజుల పర్యటనకు
## భారత్ చేరుకున్న బోరిస్

మొదటిపేజీ తరువాయి..

అసాధారణమైన వ్యక్తి ఆశ్రమానికి రావటం, ప్రపంచాన్ని మార్చడానికి సత్యం, అహింసలను ఎలా మూలసూత్రాలుగా మలుచుకున్నారో అర్థం చేసుకోవడం.. తాను గొప్ప అదృష్టంగా భావిస్తున్నట్లు బోరిస్ జాన్సన్ తన సందేశంలో పేర్కొన్నారు. బ్రిటన్ ప్రధాన మంత్రి బోరిస్ జాన్సన్ రెండు రోజుల భారత పర్యటన గురువారం సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించడంతో ప్రారంభమైంది. ఈ అసాధారణ వ్యక్తి ఆశ్రమాన్ని సందర్శించడం తనకు దక్కిన అపురూపమైన గౌరవమని సందర్శకుల పుస్తకంలో ఆయన రాశారు. మేలుకోసం ప్రపంచాన్ని మార్చడానికి సత్యం, అహింస అనే సున్నితమైన సిద్ధాంతాలను ఏ విధంగా మోహరించారో తెలుసుకోవడం తనకు లభించిన విశిష్ట అవకాశమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సబర్మతి ఆశ్రమంలో బోరిస్ జాన్సన్ చరఖాను తిప్పి, నూలు వడికారు. ఈ ఆశ్రమం విశేషాలను గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ శిష్యురాలు మీరాబెన్ (మెడలీన్ స్లేడ్) రాసిన 'ది స్పిరిట్స్ పిల్‌గ్రిమేజ్' పుస్తకాన్ని జాన్సన్‌కు బహూకరించారు. మహాత్మా గాంధీ రాసిన, ప్రచురింపబడని పుస్తకం 'గైడ్ టు లండన్'ను కూడా ఆయనకు బహూకరించారు. అంతకుముందు బోరిస్ జాన్సన్‌కు అహ్మదాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ విమానాశ్రయం నుంచి ఆయన బస చేసే హోటల్ వరకు నాలుగు కిలోమీటర్ల పొడవునా రోడ్ షో, గుజరాతీ నృత్యాలతో స్వాగతం పలికారు. బోరిస్ జాన్సన్ పర్యటన కోవిడ్ మహమ్మారి కారణంగా గతంలో రద్దయింది. ప్రస్తుత భారత పర్యటనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఆయన చర్చలు జరుపుతారు. మన దేశంలో బ్యాంకులను మోసగించి, లండన్‌లో ఉంటున్న విజయ్ మాల్యా, నీరవ్ మోదీలను భారత దేశానికి అప్పగించాలని ప్రధాని మోదీ కోరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నీరవ్ మోదీ సౌత్-వెస్ట్ లండన్‌లోని వాండ్స్‌వర్త్ జైలులో ఉన్నారు. విజయ్ మాల్యా లండన్‌లో ఉన్నారు. బోరిస్ జాన్సన్ గురువారం గుజరాత్‌లో మరిన్ని వీసాలను భారతీయులకు మంజూరు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతిభావంతులు బ్రిటన్‌కు రావడానికి తాను ఎల్లప్పుడూ అనుకూలమేనని ఆయన చెప్పారు. బ్రిటన్ ఆర్థిక వ్యవస్థలో వందలు వేల మంది ప్రతిభావంతుల కొరత ఉందన్నారు. మనకు ప్రగతిశీల వైఖరి అవసరమని చెప్పారు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం నేపథ్యంలో ఆయన





గడుపుతారు. సైన్స్, ఆరోగ్యం, టెక్నాలజీ రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారం, పెట్టుబడులను ఆయన ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఓ బ్రిటిష్ ప్రధాన మంత్రి గుజరాత్‌లో పర్యటిస్తుండటం ఇదే తొలిసారి. మరోవైపు బ్రిటిష్-ఇండియన్ జనాభాలో దాదాపు సగం మంది గుజరాతీ మూలాలుగలవారే. ఈ పర్యటన వల్ల బ్రిటన్ ఎన్నికల్లో ఆయన పార్టీకి ప్రయోజనం కలిగే అవకాశం ఉందని కూడా కొందరు చెప్తున్నారు. భారత పర్యటనకు బయల్దేరడానికి ముందు బోరిస్ జాన్సన్ పంపిన సంకేతాల ప్రకారం, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి బదులుగా కేవలం భారత దేశ వైఖరిని వింటారని, ఆయన ఉపన్యాసాన్ని ఇవ్వబోరని తెలుస్తోంది. ముఖ్యంగా నిర్భంధాలు లేని, స్వేచ్ఛాయుత ఇండో-పసిఫిక్, స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందాలపైనే దృష్టి పెడతారని సమాచారం. శుక్రవారం ఢిల్లీలో పర్యటించి ప్రధాని మోదీతో సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక, సైనిక, వాణిజ్య సంబంధాల గురించి ఇరు దేశాల నేతలు చర్చించనున్నారు. ఇండో-పసిఫిక్ రీజియన్‌పై కూడా వీరు చర్చించే అవకాశం ఉంది. కాగా బ్రిటన్ ప్రధాని బోరిస్ జాన్సన్ భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

## సింగరేణిని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

**కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన**

మంచిర్యాల,ఏప్రిల్21: సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై కార్మిక లోకం భగ్గుమన్నది. బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ ప్రయత్నాలపై రగిలిపోతున్న బీజేపీ, దాని అనుబంధ సంఘాల నాయకులకు అడుగడుగున అడ్డుకుంటున్నారు. బీఎంఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన సింగరేణి యాత్రలో భాగంగా మందమర్రి ఏరియాలోని కాసిపేట గనికి వచ్చిన నాయకులకు కార్మికులు చుక్కలు చూపించారు. సమావేశంలో బీఎంఎస్ నేతలు ప్రసంగిస్తుండగా కార్మికులు, టీబీజీకేఎస్ నాయకులు అడ్డుకున్నారు. గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. జై తెలంగాణ అంటూ వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను, ఇన్‌కంటాక్స్ రద్దుపై స్పష్టమైన విధానాన్ని తెలిపే వరకు గనుల్లోకి రావద్దని స్పషం చేశారు. ఏ ముఖం పెట్టుకుని వచ్చారని నిలదీశారు. దీంతో చేసేదేంలేక బిఎంఎస్ నాయకులు వెనుదిరిగి వెళ్లిపోయారు.

## మూడు ఇళ్లల్లో చోరీకి పాల్పడ్డ దొంగలు

భువనగిరి,ఏప్రిల్21: భువనగిరి మండలం మస్వాలపల్లిలో దొంగలు హల్‌చల్ చేశారు. బుధవారం రాత్రి గ్రామంలోని మూడు ఇండ్లలో చోరీకి పాల్పడ్డారు. ఎవరూ లేని ఇండ్లనే లక్ష్యంగా చేసుకున్న దొంగలు రూ.5.5 లక్షలు, 16 తులాల బంగారం ఎత్తుకెళ్లారు. ఒక ఇంట్లో రూ.5 లక్షలు, పది తులాల బంగారం, మరో ఇంట్లో రూ.40 వేలు, ఆరు తులాల బంగారం, మూడో ఇంట్లో రూ.10 వేలు ఎత్తుకెళ్లారు. ఇండ్లలో దొంగతనం జరిగినట్లు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకుని పరిసరాలను పరిశీలించారు. చోరీ ఘటనలపై కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణపై విషం చిమ్ముతున్న కిషన్‌రెడ్డి: గంగుల

కరీంనగర్,ఏప్రిల్21: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణపై విషయం చిమ్మారని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజలని దొంగల్లాగా చూస్తున్నారని మండిపడ్డారు. కిషన్ రెడ్డి..నామినేటెడ్‌గా ఎన్నిక కాలేదని... తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచారని గుర్తు చేశారు. బియ్యం మాయం అయ్యాయని అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ బియ్యానికి తమరు డబ్బులు ఇచ్చారా.. నలభై కోట్ల 50 లక్షల ధాన్యం బస్తాలు అన్నీ లెక్కించారా అని ప్రశ్నించారు. బియ్యం ఎక్కడికీ వెళ్ళలేదని తెలిపారు. తమరు లెక్కించింది బియ్యమా, ధాన్యమా అని నిలదీశారు. ఎఫ్‌సీఐ తనిఖీలు ఎక్కడ చేసినా సహకరిస్తామని మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు.

## జహంగీర్‌పురి ఆక్రమణల తొలగింపు
# ఆపాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

మేయర్‌కు తెలియజేసినప్పటికీ, కూల్చివేత చర్యలను ఆపకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. చట్ట విరుద్ధ ఆక్రమణలను తొలగించడాన్ని వ్యతిరేకిస్తూ జమియత్ ఉలేమా-ఈ-హింద్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎల్ఎన్ రావు, జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం విచారణ జరిపింది. ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, భవన నిర్మాణ వస్తువులు, స్టాల్స్, బడ్డీలు, కుర్చీలు, బల్లలు వంటివాటిని తొలగించేందుకు ముందుగా నోటీసులు ఇవ్వవలసిన అవసరం లేదని చెప్పారు. ఈ పిటిషన్‌ను ఓ సంస్థ దాఖలు చేసిందని,



వ్యక్తులు వచ్చి తమకు ప్రభుత్వం నోటీసులు ఇవ్వలేదని చెప్పాలని అన్నారు. ప్రభుత్వం ముందస్తు నోటీసులను ఇచ్చిందని చెప్పారు. ధర్మాసనం స్పందిస్తూ బుధవారం తాను ఇచ్చిన ఆదేశాలను మేయర్‌కు తెలియజేసిన తర్వాత జరిగిన కూల్చివేతలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపింది. వ్యక్తులు వ్యక్తిగతంగా అఫిడవిట్లను దాఖలు చేయాలని కోరింది. ప్రస్తుతం యథాతథ స్థితిని కొనసాగించాలని, తదుపరి విచారణ రెండు వారాల తర్వాత జరుగుతుందని తెలిపింది. తుషార్ మెహతా అంతకుముందు వాదనలు వినిపిస్తూ, జహంగీర్‌పురిలో ఫుట్‌పాత్‌లను ఖాళీ చేయించడం కొత్త విషయం కాదని, ఈ ఏడాదిలో ఇది ఐదోసారి అని చెప్పారు. ప్రస్తుతం సంఘాలు జోక్యం చేసుకున్నాయన్నారు. కొన్ని కేసుల్లో నోటీసులు అక్కర్లేదని, అవసరమైన కేసుల్లో నోటీసులు ఇచ్చామని తెలిపారు.

## తీవ్ర నష్టాల్లో హైదరాబాద్ మెట్రో

**కరోనాతో పూర్తిగా ఆర్థికభారం**
**మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి**

హైదరాబాద్,ఏప్రిల్21: కరోనాతో హైదరాబాద్ మెట్రో రైల్ తీవ్రంగా నష్టపోయిందని మెట్రోరైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... కరోనాకు ముందు రోజుకు 4 లక్షల మంది మెట్రోలో ప్రయాణించే వారని తెలిపారు. ప్రస్తుతం రోజుకు 2.7లక్షల మంది ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నారన్నారు. హైదరాబాద్ మెట్రో రైల్ నిర్వహణపై కొందరు ఇష్టం వచ్చినంటూ మాట్లాడుతున్నారని... ప్రపంచంలోనే ఇంత పెద్ద మెట్రో రైల్ నిర్మాణం లేదని చెప్పుకొచ్చారు. పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో హైదరాబాద్ మెట్రో రైల్ నిర్మాణ జరిగే సమయంలో చాలా మంది ఇది సాధ్యపడే ప్రాజెక్టు కాదంటూ హేళన చేశారని గుర్తుచేశారు. ఎన్ని అవరోధాలు వచ్చిన మెట్రో నిర్మాణం పూర్తి చేసి, విజయవంతంగా నడిపిస్తున్నామని ఆయన తెలిపారు. మెట్రో ఫేస్ 2 నిర్మాణం కోసం ఫోకస్ దృష్టిసారించామన్నారు. మెట్రో ఫేస్ 2 శంషాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో నిర్మాణం ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఇందుకు రూ.5 వేల కోట్లతో పెట్టుబడి పెట్టేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వాములైయ్యేందుకు ఎవరైనా ముందుకు రావచ్చున్నారు. ఇప్పటి వరకు హైదరాబాద్ మెట్రో ద్వారా 3 వేల కోట్ల నష్టం వచ్చిందన్నారు. నష్టాలు వస్తున్నా హైదరాబాద్ మెట్రోను మధ్యలో వదిలి వేయకుండా ఎల్ అండ్ టీ నిర్వహణ చేస్తుందని తెలిపారు. ఎల్.అండ్.టి లేకుంటే ప్రభుత్వానికి రూ.20 వేల కోట్లు భారం పడేదన్నారు.



## ఉచిత వైద్య శిబిరం, మందుల పంపిణీ

**తిమ్మాపూర్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో గుండ్లపల్లికి చెందిన అక్షర మల్టి స్పెషాలిటీ హస్పెటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మరియు సర్పంచ్ల సంఘం జిల్లా అధ్యక్షులు బోయిని కొంరయ్య ప్రారంభించారు. అనంతరం డాక్టర్స్ గ్రామంలో 115 మంది గ్రామస్తులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినారు.

## పరామర్శ, ఆర్థిక సహాయం

**మానకొండూర్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం లోని దేవక్కపల్లి గ్రామానికి చెందిన రావుల భూమిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా ఈ కుటుంబాన్ని బిజెపి మానకొండూరు అసెంబ్లీ ఇంచార్జ్ గడ్డం



నాగరాజు పరామర్శించి 50 కేజీల బియ్యం మరియు తోటి నాయకులతో కలిసి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయగా ప్రభుత్వ పరంగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ కరివేద విజయ మైపాల్, కమలాకర్ రెడ్డి, చంద్రారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సాగర్ రెడ్డి, బాల్రెడ్డి, డాక్టర్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ జిల్లానియోజకవర్గం గన్నేరువరం మండలం చొక్కారావుపల్లి, గన్నేరువరం, మాదాపూర్, జంగపల్లి, గునుకుల కొండాపూర్, గుండ్లపల్లి గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మానకొండూర్ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్



కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం గంగిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రావుల పెద్ద రవి కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ.

## యువజన స్వచ్ఛంద సేవా సమితి చే పేద యువతి వివాహానికి ఆర్థిక చేయూత

**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ద్వారా నిరుపేద తల్లి దండ్రులకు అండగా నిలవాలని తుంగూరు గ్రామమునకు చెందిన వేముల గంగన్న- కీ.శే. యశోదల కనిష్ట పుత్రిక లక్ష్మి వివాహమునకు భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ద్వారా మున్సిపల్ చైర్ పర్సన్ బోగ శ్రావణి- ప్రవీణ్ చేతుల మీదుగా ఆర్థిక



సహాయం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పొలాస గాజంగి నందయ్య సర్పంచ్, పద్మశాలి సేవా సంఘం మాజీ అధ్యక్షులు దాసరి మహేందర్, వొల్లాల గంగాధర్, ప్రస్తుత ప్రధాన కార్యదర్శి తాటిపాముల వినోద్ కుమార్, సేవా సమితి అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, సభ్యులు కొక్కుల సుదర్శన్, మానపురి శ్రీనివాస్, వేముల శంకర్, భోగ రాజేశం, గుండేటి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల సెస్ చైర్మన్గా ఎన్నికైన గూడూరి ప్రవీణ్ను వారి నివాసంలో కలిసి సన్మానించిన జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్ మరియు తెరాస సీనియర్నాయకులు భోగ వెంకటేశ్వర్లు. వారి వెంట ఉన్న సిరిసిల్ల మున్సిపల్ వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్ తదితరులు.



# విద్యార్థులు సాహిత్యం చదవాలి

### కేయూ ప్రొఫెసర్ బన్న ఐలయ్య

### 'పూలపరిమళం' పుస్తక పరిచయ సభ

**వరంగల్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** సమాజాన్ని అర్థం చేసుకోవడానికి ఛాత్రోపాధ్యాయులు తప్పకుండా సాహిత్యాన్ని అధ్యయనం చేయాలని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ, పీజీ కాలేజీ ప్రధానాచార్యులు ప్రొఫెసర్ బన్న



ఐలయ్య అన్నారు. వరంగల్ లోని ఎల్.బి. విద్యా కళాశాల సెమినార్ హాల్ లో వరంగల్ రచయితల సంఘం కన్వీనర్ నల్లెల్ల రాజయ్య అధ్యక్షతన కోడం కుమారస్వామి రచించిన 'పూల పరిమళం' పుస్తక పరిచయ సభ ప్రొఫెసర్ బన్న ఐలయ్య ముఖ్యఅతిధిగా పాల్గొని ఆవిష్కరించి మాట్లాడారు. పీడిత సమాజం నుండి వచ్చిన ఉత్తమ రచయితలు సామాజిక స్పృహతో రచనలు చేస్తారని తెలిపారు. ఆధునిక వచన కవితా సాహిత్యం అర్థం కాలేదంటే ఆధునిక జీవితం పట్ల అవగాహన లేదని చెప్పవచ్చున్నారు. కోడం కుమారస్వామి ఇరవై ఏళ్లుగా తాను రాస్తున్న కవిత్వాన్ని "పూలపరిమళం" పేరుతో ప్రజల ముందుకు తేవడం అభినందనీయమన్నారు. సామాజిక చింతనలో భాగంగానే రచయితలు తమ సాహిత్య సృజన చేస్తారని చెప్పారు. అట్టడుగు వర్గాల వైపు నిలబడి చేసిన రచలను ప్రజలు తప్పకుండా గుర్తిస్తారని పేర్కొన్నారు. కుమారస్వామి కవిత్వం మీద శ్రీశ్రీ, అలిశెట్టి ప్రభాకర్, వేమన, అంబేద్కర్, మార్క్స్ సాహిత్య సిద్ధాంతాల ప్రభావం ఉందన్నారు. తన జీవిత కాలంలో జరిగిన పోరాటాల సారాన్ని సైతం కవితలుగా సృజన చేశారని పేర్కొన్నారు. ప్రతిభావంతులైన కవులకు ప్రజాపోరాటాలే ముడిసరకును ఇస్తాయన్నారు. ఆధునిక కవిత్వం నిర్వచించడం సాధ్యం కాదని, దానిని నిర్వహించడమే కవుల కర్తవ్యమని బోధించారు. వచన కవిత్వం సామాన్యుల వెతలను, కథలను ప్రాతిపదికగా తీసుకొని రాసిన అక్షరాల్లో జీవం, జీవితం వుంటుందని ప్రశంసించారు. ఆధునిక కవిత్వాన్ని అర్థం చేసుకోవడానికి ముందుగా పాఠకులు ఆధునిక జీవితం పట్ల స్పృహను కలిగి వుండాలని కోరారు. సామాజిక స్పృహలేని జీవులకు సాహిత్య సృజనను అవగాహన చేసుకోవడం క్లిష్టతరంగా కనిపిస్తుందన్నారు. కవి, విమర్శకులు శివరాత్రి సుధాకర్ 'పూల పరిమళం' కవిత్వాన్ని సమీక్ష చేస్తూ కోడం కుమార్ కవిత్వం ద్వారా ఈనెల మీద జరుగుతున్న పోరాటాలను అక్షరీకరించారని అన్నారు. సామాజిక, రాజకీయ దృక్పథంతో రాసిన సాహిత్యం చరిత్రలో తప్పకుండా నిలబడుతుందని కొనియాడారు. ప్రజాపక్షం వహించని అక్షరాలు ఎప్పటికైనా మట్టిలో కొట్టుకొని అడుగంటి పోతాయని చెప్పారు. అభ్యుదయ రచయితల సంఘం ఉమ్మడి వరంగల్ అధ్యక్షుడు ఎన్. బ్రహ్మాచారి మాట్లాడుతూ.... లెక్చరర్ గా పనిచేస్తూనే సాహిత్య రాజకీయాలలో కోడం కుమారస్వామి కీలక పాత్ర పోషించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగులో మరుగున పడిపోతున్న పదబంధాలను తన కవిత్వంలో నిక్షిప్తం చేయడం ఆయన కవిత్వంలోని ప్రత్యేకతగా అభివర్ణించారు. డి.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు, కవిగాయకులు తంగెళ్ల సుదర్శనం మాట్లాడుతూ ముంచుకొస్తున్న సామ్రాజ్యవాద పాలకుల కుట్రలను రచనల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎల్.బి. విద్యా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ అధ్యాపకులు కేవలం బోధనకే పరిమితం కాకుండా రచనల్లో ముందుండటం హర్షణీయమన్నారు. ఛాత్రోపాధ్యాయుల్లో భాషా, సంస్కృతుల పట్ల అవగాహన కల్పిస్తేనే ప్రగతిశీలమైన సమాజం ఏర్పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కవి, రచయిత కోడం కుమారస్వామి, కె.శారద, సీనియర్ కవి శాఖమూరి రవి, శివపురం రాధ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడి, 20 గొర్రెలు మృతి

**జనగామ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** జనగామ మండలంలోని గానుగుపాడు గ్రామానికి చెందిన రేస్ వెంకటయ్య కు చెందిన గొర్రెలను గురువారం ఉదయం



8 కుక్కలు గొర్రెలు మందలో చొరబడి దాడి చేయగా 20 గొర్రెలు చనిపోయాయి. 10 గాయపడినవి రోజువారీగా బావి దగ్గర దొడ్డిలో తొలి అన్నం తిని వచ్చే లోపే కుక్కల దాడి జరిగిందని గొర్రెల కాపరి బోరున విలపిస్తూ గుండెలు బాదుకుంటూ వెంకటయ్య నివ్వరబోయాడు. ఈనేపథ్యంలో పలువురు నాయకులు పరమర్శించారు. ఈసంయదర్బంగా జి.ఎం.పి.ఎస్. జిల్లా సహాయ కార్యదర్శి, మండల కార్యదర్శి కన్నెబోయిన బాలరాజు, గ్రామ సర్పంచ్ సానబోయిన శ్రీనివాస్, ఎంపిటిసి రెడ్డబోయిన పద్మ,బాలస్వామి, మాట్లాడుతూ.... గ్రామంలో కోళ్లపారంలో ఉన్న చనిపోయిన కోళ్లను గ్రామ సమీపంలో విచ్చలవిడిగా పడేయడం వలన అవి తిన్న కుక్కలు రక్తం తాగ మరిగినవి. గొర్రెలు, దుడ్డెలు, లేగ దూడలను చంపి తింటున్నాయని అన్నారు. కోళ్లపారం వారు చనిపోయిన కోళ్లను ఒక్క పెద్ద గొయ్యి తీసి అందులో పూడ్చాలని, గొర్రెల కాపారులని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఉపసర్పంచ్ రెడబోయిన రవీందర్, రైతు సమీతి కొడ్నేటర్, కూకట్ల రాములు,కన్నెబోయిన బుగ్గయ, కె. రమేష్, కె. చంద్రయ్య, ఏ. గట్టయ్య, కె. జగన్, కె. ఐలయ్య, ఎం. సత్యనారాయణ, కడకంటి కమలాకర్ పాల్గొన్నారు.

## హుస్నాబాద్ ప్రెస్ క్లబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే సతీష్ కుమార్..

**దారిద్రరేఖ దిగువకు చెందిన విలేకర్లకే డబల్ బెడ్ రూం ఇల్లు**

**చిన్న, పెద్ద పత్రికల తేడా లేదు**

**ప్రెస్ క్లబ్ నిధులు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే**

**హుస్నాబాద్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లాలో అతి పెద్ద నియోజకవర్గం అయినా హుస్నాబాద్



నియోజకవర్గంలో మొదటిసారిగా హుస్నాబాద్ నియోజక వర్గ స్థాయిలో హుస్నాబాద్ న్యూ ప్రెస్క్లబ్ బస్టాండ్ సమీపాన క్యాస కాంప్లెక్స్లో స్థాపించబడింది. ఈ ప్రారంభ ఉత్సవానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ హాజరై రిబ్బను కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇంతవరకు ప్రెస్ క్లబ్ లేదన్నారు, ఈ ప్రెస్ క్లబ్ ప్రారంభించినందుకు అధ్యక్షుడు హనుమంతు నాయక్ ను, ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఆదిల్ ను అభినందించారు, అనంతరం వారు మాట్లాడుతూ చిన్న పెద్ద సమావేశాలను జరుపుటకు ఏర్పడింది అన్నారు. అంతేకాకుండా రానున్న రోజులలో మరి ఇంత అభివృద్ధి చెందాలని కోరారు, ఏడు మండలాల విలేకరులను ఒకేసారి కలగడం చాలా సంతోషంగా ఉందన్నారు, ప్రభుత్వం నుంచి వచ్చే విలేకర్ల సంక్షేమ పథకాలు




తప్పకుండా ఏడు మండలాల విలేఖర్లకు అందించుటలో ముందుంటా అని తెలిపారు, చిన్న పత్రిక పెద్ద పత్రిక అనే తేడా లేకుండా నిజాలు నిర్భయంగా రాస్తే వాడే జర్నలిస్ట్ అని, ఈ హుస్నాబాద్ నూతన ప్రెస్ క్లబ్ కు సంబంధించిన అతి త్వరలోనే సొంత భవనం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, బి హనుమంతు నాయక్, ప్రధాన కార్యదర్శి ఎండి ఆదిల్, కోశాధికారి గుర్రాల రాజేందర్, వైస్ ప్రెసిడెంట్ ఎండి అక్రమ్, సహాయ కార్యదర్శి వేల్పుల సంపత్ మీడియా కన్వీనర్ నర్సింగ్, కాశబోయిన రవి, జడ్పీ చైర్మన్ రాయ్ రెడ్డి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకట్, పట్టణ అధ్యక్షుడు అన్వర్, మార్కెట్ చైర్మన్ అశోక్ బాబు, ఏడు మండల పట్టణ అధ్యక్షులు, 7 మండల జెడ్పిటిసి లు, ఏడు మండలాల ఎంపిటిసిలు, ఏడు మండలాల ఎంపీపీలు, కౌన్సిలర్లు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఏడు మండలాల 54 మంది విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సమస్యలు వస్తే ముందుండేది 'విలేకర్లే'

**హుస్నాబాద్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చాలా సంతోషం. చిన్న పెద్ద పత్రికలకు తారతమ్యం వద్దు. ప్రెస్ క్లబ్




ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మ శ్రీరాం చక్రవర్తి. సీఎం జిల్లా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో హుస్నాబాద్ నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మ శ్రీరాం చక్రవర్తి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసినందుకు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హనుమంతు నాయక్, ప్రధాన కార్యదర్శి ఆదిల్ కు, ముందుగా అభినందనలు తెలిపారు, అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో మా వంతు సహాయం ప్రెస్ క్లబ్ కు తప్పకుండా ఉంటుందని హామీ ఇచ్చారు. విలేకరులు ప్రజలకు సమస్య పరిష్కారం చేయడానికి ముందు ఉండాలని సూచించారు. పత్రికల్లో చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా జర్నలిస్టులు అందరూ ఒకటే అన్నారు. నియోజకవర్గంలో ఏ సమావేశమైన జరుగుటకు అందుబాటులోని ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ కేడం లింగమూర్తి, విశాల పరపతి చైర్మన్ బొలిశెట్టి శివయ్య, పట్టణ అధ్యక్షుడు అక్క శ్రీనివాస్ అక్కన్నపేట మండల అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ లు కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్లో జగిత్యాల పట్టణ శానిటేషన్, పలు అభివృద్ధి పనులపై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ డా. భోగ శ్రావణి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమీషనర్ స్వరూప రాణి, పలు విభాగాల అధికారులు



జనగామ నందన గార్డెన్ లో వడ్లకొండ గ్రామ మాజీ ఎం.పి.టి.సి రవీందర్ గౌడ్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య. పాల్గొన్న జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, ధర్మ సంతోష్ రెడ్డి, మాసాన్ పల్లి లింగాజి బడికె ఇందిరా, ఉడత రవి, యాదవ్, ప్రవీణ్, రాజనర్సింహ రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, పిట్టల సతీష్, సౌద మహేష్, అజం.



జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి రాజ్యాంగంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బచ్చన్నపేట మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో దిష్టి బొమ్మ దహనం. పాల్గొన్న బాలకిషన్, అల్వాల ఎల్లయ్య, అల్వాల నర్సింగరావు, అఖిల్ మాల, అనిల్ కుమార్, నవీన్ కుమార్, సాయి కుమార్, సోను, శ్రీకాంత్, పవన్ బాబు.

## పానుగంటి కాలేబు జన్మదినం అన్నదానం

**జనగామ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** పానుగంటి కాలేబు పుట్టినరోజు సందర్భంగా వారి కుమారుడు పానుగంటి ప్రవీణ్ కుమార్ జనగామ రైల్వే స్టేషన్ వద్ద నిలువ నీడలేని నిరాశ్రయులకు అనాధలకు అభాగ్యులకు ఒక పూట ఆకలి తీర్చి ఘనంగా



తన తండ్రి జన్మదిన వేడుకలు జరిపించారు. ఈ కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు, సల్ల మహేష్ బింగి నరసింహులు, మునిగంటి నాగరాజు, నాగిల్లా సాయి, బోట్ల శ్రీకాంత్, బండి వాసు చంద్రగిరి కళ్యాణ్ పాల్గొన్నారు.

## అసభ్యంగా ప్రవర్తించిన సర్పంచ్ను పదవి నుండి తొలగించాలి

జనగామ ఏప్రిల్ 21 (ప్రజామంటలు): జంగటి విజయలక్ష్మి ఇంటి నిర్మాణానికి పర్మిషన్ కొరకు వెళ్లిన ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించిన స్టేషన్ ఘన్పూర్ సర్పంచ్ తాటికొండ సురేష్ ను వెంటనే ఆ పదవి నుండి తొలగించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పల్లెర్ల లలిత ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. గురువారం జనగాం జిల్లాలో ప్రజాసంఘాల కార్యాలయంలో కెవిపిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం గదారి



మనెమ్మ అధ్యక్షత వహించగా ఆమె మాట్లాడుతూ.... ఇంటి నిర్మాణం కొరకు పలుసార్లు సర్పంచ్ చుట్టూ తిరిగినా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించి నీవు ఒక్కదానివే వస్తే పని చేస్తానని నమ్మబలికి ఆమె వెళ్లగా ఆమె పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, చేయి పట్టుకొని లాగడం దుర్మార్గమైన చర్య అని వారు మండిపడ్డారు. జరిగిన విషయం పై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శాడా యాదమ్మ, మనెమ్మ, శోభ, సమ్మక్క, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం బాగాలేక యువకుడు ఆత్మహత్య

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని వేములకుర్తి గ్రామానికి చెందిన కుంభాల మహేష్ (తండ్రి మల్లేష్) 22 సం.లు అనునతడు బ్రతుకుదెరువు కోరకు దుబాయ్ వెళ్లగా అక్కడ తనకు ఆరోగ్యం బాగాలేనందున తిరిగి నెల రోజుల క్రితం ఇంటికి వచ్చినాడు. అయితే తను ఇంటికి వచ్చినప్పటి నుండి తన ఆరోగ్యం బాగాలేనందున చికిత్స కోరకు మెట్పల్లి లో గల ప్రైవేట్ హాస్పిటల్ లో చుపెట్టుకున్న గానీ తన జబ్బు నయం కాకపోవడంతో తీవ్రంగా మనస్థాపానికి గురి అయ్యి బుధవారం సాయంత్రం ఇంట్లో ఎవరు లేని సమయంలో మృతుడు కుంభాల మహేష్ తన ఇంట్లో గల దూలంనకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.



మృతుడి తల్లి కుంభాల లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ జరుపుతున్నామని ఎస్.ఐ. ఆర్. ఉమా సాగర్ తెలిపారు.

## శ్రీ కృష్ణ మల్లికార్జున యాదవ్ యూత్ సంఘం అధ్యక్షులుగా సీత అనిల్ యాదవ్

**చిగురుమామిడి ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలం రెకొండ గ్రామంలోని శ్రీ కృష్ణ మల్లికార్జున యాదవ్ యూత్ సంఘం ఎన్నికల్ నిర్వహించగా మరోమారు యువకుడు సీత అనిల్ యాదవ్ అందరి హృదయాలను గెలిచి రెండోసారి అధ్యక్షుడిగా మెజారిటీతో విజయం సాధించాడు. యాదవ సమస్యల పట్ల నిరంతరము పోరాడాలని ఆకాంక్షిస్తూ అనిల్ ఎన్నిక పట్ల యాదవ సంఘం పెద్దలు మొగిలి ఓదెలు, సందేవెని స్వామి, సంగెం సంపత్, నునుగొప్పుల ఐలయ్య, సంగెం అజయ్, బట్టుశ్రీనివాస్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



# వ్యవసాయాధారిత పరిశ్రమలకు దక్కని ప్రోత్సాహం !

రైతులను ఓటు బ్యాంకుగా చూడడం అలవాటు చేసుకున్న పాలకులు వారిని దేశంలో ఆర్థికరంగంలో కీలకమైన వ్యక్తులుగా చూడడం లేదు. నిజానికి కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయరంగమే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసివుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం కానుంది. బహుళజాతి కంపెనీలకూ ఎర్రతివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. కార్పోరేట్ కంపెనీల యాజమాన్యాలతో రాసుకు పూసుకు తిరుగుతున్న ప్రభుత్వాధినేతలు అందులో పైసవంత విలువ రైతులు ఇవ్వడం లేదు. నిజానికి దేశానికి నఅ÷–నమే గాకుండా ఆర్థిక చోదక శక్తిగా రైతులు ఉంటున్నారు. అన్నదాతలు వ్యవసాయం బంద్ చేస్తే కార్పోరేట్ కంపెనీలు కూడా మూతపడాల్సిందే. అలాటి అన్నదాతల విషయంలో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉండడంతో మనదేశంలో తిండి గింజలను ఖరీదు పెట్టి కొనుక్కుంటు న్నాం. అలాగే వారికి అప్పులు మిగులుతున్నాయి. ఆస్తులు కరుగుతున్నాయి. కార్పోరేట్లు చేస్తున్న దేమిటో.. వీరు చేయలేనిదేమిటో ప్రభుత్వాలు గుర్తించాలి.

స్వాతంత్ర్యం లభించి ఏడు దశాబ్దాలు పూర్తయినా ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసు కోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. ఇతర దేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుబడి తక్షణం ఆగిపోవాలని అన్నారు. అప్పుడు మన అసవరాలకు అనగుణంగా పంటల విధానం వస్తుందని అన్నారు. పంటల విధానంలో మార్పులు రావాలని కోరుకుంటున్నారు. వ్యవసాయరంగాన్ని ప్రోత్సహించి, అనుబంధ రంగగాలను అభివృద్ది చేస్తే దేశానికి, ప్రపంచానికి అన్నం పెట్టే స్థోమత మన అన్నదాతలకు ఉంది. అనేక ఛోటామోటా కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయానికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకోవాలి.. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు, పంటల కొనుగోళ్లకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్య విప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకో వాల్సిన తరుణంలో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృద్ధికి పాటుపడడం లేదని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయం రంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. అయితే ధాన్యం కొనుగోళ్ల వ్యవహారన్ని పక్కన పెట్టిన టిఆర్ఎస్ ఎందుకు దీనిపై రాజకీయం చేస్తోందన్నది ముఖ్యం. ఇప్పుడు తెలంగాణలో ప్రధానంగా చేయాల్సింది ధాన్యం కొనుగోళ్లు మాత్రమే. బియ్యం సేకరణకు ఎలాంటి ఇబ్బంది లేదని కేంద్రం పార్లమెంట్ వేదికగా ప్రకటించింది. కేంద్రమంత్రులు, బిజెపి నేతలు ప్రకటించారు. అయినా టిఆర్ఎస్ రాజకీయం చేయడం వెనక వేరే కోణం ఉ ఒదనే అనుకోవాలి. ఇది ధాన్యం కోసం కేంద్రంపై పోరాటం కాదన్నది అందరికీ అర్థం అవుతోంది. ఇకపోతే నీటి సౌకర్యం కల్పించి, 24 గంటల విద్యుత్ ఇస్తూ..రైతుబంధు ద్వారా ఆదుకుంటున్నామని చెబుతున్న సిఎం కెసిఆర్ యాసంగిలో కిలో ధాన్యం కూడా కొనమని ప్రకటించారు. అయితే కేందకరం



తన వాదనకు కట్టుబడి ఉండడంతో ఇప్పుడు ధాన్యం కొనుగోళ్లకు ముందుకు వచ్చారు. ధాన్యం విషయంలో అవసరమైతే రైతులను చైతన్యం చేయాలి. కానీ అందుకు భిన్నంగా రాజకీయ చేయడం వల్ల నష్టపోయేది టిఆర్ఎస్ మత్రమే అని గ్రహించాలి. పోటాపోటీ ధర్నాలు,ర్యాలీలు, విమర్శలతో రాజకీయ లబ్ది పొందగలమేమో కానీ రైతుల సమస్యలను మాత్రం పరిష్కారం కావు. నిజానికి ధాన్యం కొనుగోలు అన్నది ఒక పంటకు ముందే నిర్ణయించాలి. ఏ పంట వేయాలో ముందే చెప్పాలి. కానీ అదేమీ చేయకుండా రాష్ట్రప్రభుత్వం మీద బిజెపి..కేంద్రంపై టిఆర్ఎస్ యుద్ధం చేయడం ఎంతవరకు సబబు. ఇది ప్రభుత్వం.. పార్టీల మధ్య పోరాటం కాదని గుర్తించడం లేదు. ఇది ప్రభుత్వాల మధ్య యుద్ధం మాత్రమే కాగలదు. రైతు పండించిన పంట కల్లాలు, మార్కెట్ యార్డ్‌లు, చివరకు రోడ్లపై కూడా ఎక్కడపడితే అక్కడ దర్శనమిస్తుంది.. కానీ, గిట్టుబాటు ధర చెల్లించి రైతు నుంచి పంటను కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వాలు పరస్పరం దుమ్మెత్తి పోసుకుంటున్న తీరు దారుణం కాక మరోటి కాదు. తాజా రాజకీయం మొత్తం వడ్ల చుట్టే తిరుగుతోంది. వడ్ల పండించాలని ఒకరు, పండించవద్దని మరొకరు.. ఇలా రైతులను గందరగోళంలోకి నెట్టేస్తున్నారు.. వడ్లను రాష్ట్ర ప్రభుత్వం కొనాలని కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ డిమాండ్ చేస్తుంటే.. కేంద్రమే పంట వేయొద్దు, కొనొద్దు అంటుంది అంటూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ మండిపడుతోంది.. ఇలా ఇరు పార్టీల మధ్య జరుగుతున్న పోరులో రైతులు అయోమయంలో పడిపోతున్నారు. తెలంగాణలో ఉన్నట్టుండి పంట పెరగడం ఒక కారణం అయితే.. ఆ స్థాయిలో కొనుగోళ్లు జరగకపోవడమే సమస్యకు అసలు కారణంగా మారింది. రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురియడంతో..సాగు విస్తీర్ణం పెరగడం, పుష్కలంగా పంట పడుతోంది.. ఇక, వరి పెద్ద మొత్తంలో సాగు చేసారు.. సాధారణంగా వడ్లను కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఎఫ్‌సిఐ కొనుగోలు చేస్తూ వస్తుంది. వరి పండే రాష్ట్రాల నుంచి వాటిని కొనుగోలు చేసి అవసరం ఉన్న రాష్ట్రాలకు సరఫరా చేయడం వారి బాధ్యత.. యాసంగిలో పండే పంటలో నూకలు అధికంగా వస్తుంటాయి.. దీంతో దానిని బాయిల్డ్ చేసి బియ్యంగా మార్చాల్సి ఉ ంటుంది. కొన్ని రాష్ట్రాల్లో ఈ బాయిల్డ్ రైస్‌ను తింటారు.. కానీ, గత యాసంగి నిల్వలే ఇంకా అధికంగా ఉండటంతో ఇప్పుడు యాసంగిలో పండే ధాన్యాన్ని కొనబోమని కేంద్రం చెబుతోంది. ఇకపోతే విదేశాల నుంచి నూనెల దిగుమతి వేరుశనగ రైతులకు శరాఘాతంగా మారింది. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించ డం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమిా సారం తగ్గుతోంది. ఏ పంట పండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# చిలుక పిల్ల వివేకం

నగిరి అనే పట్టణం చివర చెరువు, ఆ చెరువు గట్టు పైన పెద్ద మర్రి చెట్టు ఉండేది. ఆ చెట్టుపై అనేక పక్షులు నివాసం ఉండేవి. వివేకం అనే చిలుక కూడా అక్కడ ఉండేది. ఆ చిలుక రెండు గుడ్లు పెట్టింది. ఆ గుడ్లు పిల్లలు అయ్యాయి. వాటికి తల్లి చిలుక ఉదయాన్నే పోయి, ఆహారం తెచ్చి పెడు పెడుతూ ఉండేది. జాగ్రత్తగా సాకుతుండేది. అడవి నుండి ఒక గుడ్లగూబ ఆ చెట్టు మీదకి చేరింది. గూళ్ళలో ఉండే పసిపిల్లలను చూసి దానికి నోరు ఊరింది. వాటిని తినాలనే కోరిక కలిగింది.

మొదటగా గుడ్లగూబ చిలక పిల్లలను తినాలని అనుకుంది. పక్షులేవీ లేని సమయం చూసి చిలుకగూటిపై వాలింది. ఒక పిల్లను ముక్కుతో పట్టుకుంది. ఆ పిల్ల మొదటే పసిపిల్ల కదా, తట్టుకోలేక విలలాడుతూ ప్రాణభయంతో గట్టిగా అరిచింది. రెండు చిలుక పిల్లలు ఒకసారి అరవడంతో,ఆ అరుపులు ఎగురుతున్న చిలుక తన పిల్లల గొంతుకలని గుర్తించి వెంటనే రివ్వున ఎగురు



కుంటూ చెట్టు దగ్గరకు వచ్చింది. అంతేకాదు వెంటనే గుడ్లగూబపై పడి నెదిరించింది. ఇది సమయం కాదని చిలక పిల్లను విడిచిపెట్టి గుడ్లగూబ పారిపోయింది. తల్లి చిలుకకు గుడ్లగూబ భయం పట్టుకుంది. మేతకు వెళ్ళినా త్వరగా వచ్చేసేది. పిల్లలకు కొన్ని మంచి పళ్ళు ఆహారంగా తెచ్చేది.

తల్లి చిలుక గుడ్లగూబ తన పిల్లను భయంతో పాటుగా పిల్లను దక్కించుకునేందుకు మంచి స్థలం కోసం వెదక సాగింది. చివరికి మారుమూల గ్రామమైన గోవిందపురం బాగుంది అనుకుంది. ఈ సమయంలోనే గుడ్లగూబ వచ్చి ఒక చిలుక పిల్లను ముక్కుతో కరచుకొని ఎగిరి పోయింది. గూటికి చేరిన తల్లి చిలుక భోరున ఏడ్చింది. ఇక లాభం లేదని చిలుకపిల్లను తీసుకొని గోవిందపురం తీసుకొని పోయింది. అక్కడ చెట్టు పైన తాను కట్టిన గూటిలో పిల్లలతో సహా చేరింది. సురక్షితంగా చిలుక తల్లి పిల్లలు గడప సాగాయి.

చిలుక పిల్ల కాస్త రెక్కలకు బలం వచ్చి అటు ఇటు ఎగుర సాగింది. ఇక దాపున ఉన్న అడవిని, అక్కడ గల పక్షులను చూడాలని అనుకుంది. ముందుగా తన కోరిక ప్రకారం ఆ చెట్టు దగ్గరికి వస్తున్న గుట్టలు, కొండలు, వనం పిచ్చుకలతో మాట్లాడ సాగింది. అలా అడవి ముచ్చట్లు కూడా బాగా తెలుసుకుంది.

ఆరోజు తల్లి చిలుకతో మాట్లాడుతూ"అమ్మా! నేను అడవికి వెళ్తాను" అంటూ పిల్ల చిలక మారాం చేసింది. తల్లి చిలుక కాదనలేకపోయింది. అప్పుడు ఆలోచించి, "అడవిలో గద్దలు, డేగలు, రాబందులు, గుడ్లగూబ లేవంటే మాంసాహార పక్షులు ఉంటాయి వాటికి దూరంగా ఉంటూ, జాగ్రత్తగా తిరిగిరా, ఏవైనా ఇబ్బందులు అనిపిస్తే, ఆలోచించి తెలివి తేటలు చూపించి జాగ్రత్తగారా!" అని తల్లి చిలుక హెచ్చరికలు చేసింది.

మరుసటి రోజు తల్లి చిలుక ఆహారానికి బయలుదేరడం చూసింది. చాటుగా అడవిలోకి బయలు దేరింది. చిలుక పిల్ల కొంత దూరం పోయేసరికి డేగ పక్షులతో కనిపించింది. చిలుక పిల్ల మనసులో భయంతో ఆగింది. డేగకు చాలా కాలం నుండి చిలక మాంసం తినాలని మనసులో ఉంది.

"ఏమిటి ఆలోచిస్తున్నావ్?" డేగ అడిగింది.

"ఈ అడవికి మీరేనా రాజు ఇంకెవరైనా ఉన్నారా? అని సందేహం కలిగింది" చిలుక పిల్ల అంది.

"నువ్వేం అనుకుంటున్నావు?" డేగ గంభీరంగా ప్రశ్నించింది.

"మీ ముఖం చూడగానే తెలిసిపోతుంది. ఈ అడవికి మీరే రాజని, మీ పాలనలో పక్షులన్నీ హాయిగా ఉన్నాయి" అని పొగడుతూ చిలక పిల్ల అనగానే

డేగ ఆనందంతో మురిసిపోతూ "సరే వెళ్ళు" అంది.

చిలుక పిల్ల ఊపిరి పీల్చుకుంటూ మెల్లగా కదిలింది. ఇంతలో గెద్ద కనిపించింది. చిలుక పిల్ల సంకోచంతో ఆగింది. గెద్దకు దాన్ని చూడగానే నోరూరింది, వెంటనే "ఏయ్! ఏం చేస్తున్నావ్?" గట్టిగా అరిచింది. అప్పటికే చిలుక పిల్ల ఆలోచించింది, "ఈ అడవికి రాజు మీరే అని అనుకుంటున్నాను. అదే నా సందేహం!" అంది చిలుక పిల్ల.

"నువ్వు, ఏమనుకుంటున్నావ్ చెప్పు?" అని గుడ్లురిమింది గెద్ద.

"ఈ అడవికి మీరే మంచి రాజని పక్షులు చెప్పు కుంటున్నాయి. అందరి మాటే నా మాట కదా! నాకు అవసరమైన పని ఉంది తొందరగా వెళ్ళాలి, విడిచిపెట్టండి" అని బ్రతిమాలుతూ చిలక పిల్ల అంది.

సరేనంటూ ఎగిరి పోయింది గెద్ద. చిలుక పిల్ల మళ్ళీ ఎగిరింది. కొంత దూరం పోయేసరికి ఒక ముసలి రాబందు కనిపించింది. "చిలుక పిల్లా! నాకు ఆకలిగా ఉంది. నిన్ను నంజుకు తింటాను" అని భయంకరంగా అరిచింది. చిలక పిల్ల భయపడలేదు సరి కదా!

"నేను మన పక్షి రాజు గారి దగ్గర నుండి వస్తున్నాను డేగ రాజు,గెద్ద రాజు వాదించుకుంటున్నారు. నీవు వెంటనే వెళ్ళాలి. వెళ్ళు వెళ్ళు ఆలస్యం చేయకు,"

అనే చిలుక పిల్ల తొందర పెట్టింది.

ఆ మాటలు వింటూనే రాబందు ఒక్క ఉదుటన ఎగిరిపోయింది. "బ్రతుకు జీవుడా! నా వివేకంతో ఆలోచించడం వల్ల బలమైన పక్షుల నుండి తప్పించుకున్నాను" అనుకుంటూ చిలుక పిల్ల ఇంటిముఖం పట్టింది.

–బెహరా ఉమామహేశ్వరరావు,
9290061336

# పోలీసుల అత్యుత్సాహంపై సిఎం జగన్ సీరియస్

## కారు గుంజుకున్న అధికారులపై చర్యలకు ఆదేశాలు

### వెహికల్ ఇన్‌స్పెక్టర్ సంధ్య, హోంగార్డు తిరుపతి రెడ్డి సస్పెన్షన

అమరావతి,ఏప్రిల్21 : ఒంగోలు ఆర్టీఏ అధికారుల అత్యుత్సాహంపై ప్రభుత్వం సీరియస్‌గా స్పందిం చింది. ఈ ఘటనపై ఉన్నతాధికారులు సిబ్బందిపై చర్యలు తీసుకుంటూ ఆదేశాలు జారీ చేశారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సంధ్య, హోంగార్డు తిరుపతి రెడ్డిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రేపు సీఎం ఒంగోలులో పర్యటన సందర్భంగా నిన్న రాత్రి ప్రకాశం జిల్లా వినుకొండ నుంచి వేమల శ్రీనివాస్ తన కుటుంబంతో కలిసి అ÷–దదె కారులో వేంకటేశ్వర స్వామి దర్శనం కోసం తిరుమలకు బయలుదేరారు. మార్గమధ్యలో ఆకలిగా ఉండటంతో బుధవారం రాత్రి ఒంగోలులోని స్థానిక పాత మార్కెట్ సెంటరులో వాహనం నిలిపి టిఫిన్ చేస్తుండగా ఓ కానిస్టేబుల్ అక్కడికి వచ్చి బెదిరించాడు. ముఖ్యమంత్రి జగన్ ఒంగోలు పర్యటన నేపథ్యంలో.. కాన్వాయ్ కోసం వాహనంతో పాటు డ్రైవర్‌ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. తాము కుటుంబంతో తిరుమల వెళ్తున్నామని చెప్పినా వినిపించుకోలేదు. కారును స్వాధీనం చేసుకుని అందులో ఉన్న మహిళలు, పిల్లలను రోడ్డుపైనే ఉంచి డ్రైవర్‌తో సహా కారును తీసుకెళ్లారు. దీంతో ఆ కుటుంబం రాత్రి బస్టాండ్‌లోనే ఉండి మరో అద్దె కారులో తిరుమలకు చేరుకున్నారు.

ఈ విషయం ప్రసార మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం కావడంతో సీఎం జగన్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని సీఎంవోకు ఆదేశాలు జారీ చేయడంతో ఉన్నతాధికారులు ప్రాథమిక విచారణ జరిపిన అనంతరం ఆర్టీఏ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, హోంగార్డును సస్పెన్షన్ చేశారు.

# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తత అవసరం

అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్ని ప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉ ండే వేసవి కాలంలో ఎక్కువగా జరుగుతాయి. ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవిస్తుంది. పాదచారులు, గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏటా ఏప్రిల్ మూడవ వారంలో వారం రోజులపాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. జనం రద్దీగా ఉండే ప్రాంతాలు, ఆస్పత్రులు, కంపెనీల్లో అవగాహన కార్యక్రమాలు



చేపడతారు. ఆర్టీసీ బస్టాండ్లు, పెట్రోల్ బంకులు, మార్టు, అపార్ట్మెంట్లు, పాఠశాలలు, ఫ్యాక్టరీల, గ్యాస్ సరఫరా కేంద్రాల వద్ద డెమో నిర్వహిస్తారు. అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తారు.

అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వానలు, వరదలు, భూకంపాలు... ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబరుకు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలు అందిస్తారు. అగ్ని ప్రమాదం సమయంలో ప్రతి క్షణం విలువైనది. వీలైనంత మేరకు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించ గలిగితే, ఎక్కువ నష్టం కలుగకుండా నివారించ వచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు ఫోన్ చేసి వివరాలను తెలియచేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి.

విద్యుదాఘాతం, ఎండ వేడిమి ప్రమాదాలకు కారణాలవుతున్నా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే బీభత్సాలను పక్కన పెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండా కాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్దపెద్ద అగ్నిప్రమాదాలు జరిగే ఆస్కారముంది. ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్ట వచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు కంగారు, అయోమయానికి గురికాకుండ ఉ ండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు.

ఆసుపత్రులు, హోటళ్ళు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టు ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీ స్థలం ఉండాలి. భవనాలు చుట్టూ, ముందు భాగంలో గాలి వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాలు ముందు పెద్ద సైజ్ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమర్చుకోవాలి. నీళ్ళు తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చాలి. భవనాలకు ఒకే స్టెయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించటానికి మరో స్టెయిర్‌కేస్ సమకూర్చు కోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యా సంస్థలు, ఫ్యాక్టరీలు, ఆసుపత్రులు, సినిమా హాళ్లు తదితర వాటిల్లో కచ్చితంగా అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.

ఇళ్లల్లో వంట గ్యాస్‌కనెక్షన్లు, వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసు కోవాలి.

స్టౌ మండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్న పొయ్యికి దూరంగా ఉ ండి వస్తువులను ఉపయో గించాలి. అగ్గిపెట్టెలు, లైటర్లు, కిరోసిన దీపాలను దూరంగా ఉంచాలి. కాగితం వంటి మండే పదార్థం , వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజి సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలో నిల్వ చేయ బడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. ప్రధానంగా దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చడం వల్ల సామాన్యంగా అగ్ని ప్రమాదాలు జరుగుతాయి. వీటి పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలి. అగ్ని ప్రమాదం సంభించినపుడు ఇంటి తలుపులు మూసి పొరుగు వారిని పిలవాలి. ప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచారమందించాలి. అగ్ని ప్రమాదం జరిగినపుడు కంగారు పడక, జాగ్రత్తగా వ్యవహరించాలి.

దుస్తులకు నిప్పంటుకున్నప్పుడు పరుగెత్తడానికి ప్రయత్నించక, నేలమీద పడుకుని దుప్పటి లేదా రగ్గు శరీరం మొత్తం చుట్టుకుని పొర్లటం వల్ల మంటలను అర్పు కోవాలి. ఒళ్లు కాలి గాయమైతే వదులుగా ఉండే దుస్తులను ధరించి వైద్యుడి దగ్గరకెళ్లి చికిత్స చేయించుకోవాలి.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# బిజెపిని అడ్డుకోవడమే లక్ష్యమా ?

హైదరాబాద్,ఏప్రిల్21 : రాష్ట్రంలో బిజెపి ఎదుగుదల టిఆర్ఎస్‌ను భయపెడుతోందా... హుజూరాబాద్ ఉపఎన్నికల ఫలితం తరవాత టిఆర్ఎస్ రూటు మార్చడానికి కారణం ఏమిటి అన్నది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. రాజకీయంగగా బిజెపిని ఎదుర్కొనే క్రమంలో మంత్రులు మాట్లాడుతున్న భాష మారుతోంది. విమర్శలకు పదను పెట్టడంలో తప్పు లేదు కానీ వాడు..వీడు అంటూ సంబోధిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. బిజెపికి వ్యతిరేకంగా తీసుకున్న టర్న్ కారణంగా రాజకీయ కోణం ఉండొచ్చు. కానీ సరైన భాష వాడకుండా చేస్తున్న విమర్శలతో ముందుగా నష్టపోయేది టిఆర్ఎస్ మాత్రమే అని ఆ పార్టీ అధినేత గుర్తించడం లేదు. మంత్రి కెటిఆర్ కూడా వాడూవీడూ అంటూ సంబోధిం చడం సరికాదు. తమ వ్యక్తిగత రాజకీయంలో రైతులను అనవసరంగా లాగి ధాన్యం కొనబోమని చెప్పారు.

ఈ యాసంగిలో కిలో ధాన్యం కూడా కొనబోమని చెప్పడం ద్వారా రైతుల్లో అనవసర వ్యతిరేకతలను టిఆర్ఎస్ మూటగట్టుకుంది. తీరా కేంద్రం కూడా మొండి కేయడంతో ఇప్పుడు కొనుగోళ్లకు ఆదేశించింది. కేంద్రంపై పోరాటం చేయడానికి సమస్యలు వేరుగా ఉండాలి. ధాన్యం సమస్యతో యుద్ధం చేయడం వల్ల లాభం కన్నా నష్టమే ఎక్కువ. నిజానికి ఇంతకాలం టిఆర్ఎస్ పార్టీ ఓ రకంగా బిజెపికి అంటకాగింది. ప్రధాని మోడీ తీసుకున్న అనేక నిర్ణయాలకు తలూపింది. మోడీ ప్రభుత్వం తెచ్చిన సాగు చట్టాలపై కూడా టీఆర్ఎస్ మొదట తటస్థ వైఖరిని అనుసరించింది. రైతు ఆందోళనలకు మద్దతు ఇవ్వలేదు. చట్టాలకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం కూడా చేయలేదు. కాబట్టి కేంద్రంతో టీఆర్ఎస్ విధానం లోపాయకారిగా అనుకూలం గా నడిచిందన్న ఆరోపణల వచ్చాయి. మోడీ కనుసన్నల్లో కేసీఆర్ నడుస్తున్నారనే భావన కలిగించింది. ఈ ఏడేళ్లలో ఈ భావన బలపడింది. ఐతే, హుజురాబాద్ ఉప ఎన్నికల ఓటమి తరువాత బీజేపీ పట్ల టీఆర్ఎస్ తప్పనిసరి పరిస్థితిలో తన విధానం మార్చుకోవాల్సి వచ్చింది. తెలంగాణ తాజా రాజకీయ పరిణామాలు దానిని సూచిస్తున్నాయి. భారతీయ జనతా పార్టీ వర్గాలలో ఫ్రెండ్లీ పార్టీగా పేరున్న తెలంగాణ రాష్ట్ర సమితి చివరకు ఎదరుదాడికి దిగే పరిస్థితి తెచ్చుకోవడం వెనక బిజెపి బలపడకుండా చూడాలన్న లక్ష్యం తప్ప మరోటి కాదు. తెలంగాణలో పెరుగుతున్న బీజేపీ బలానికి నిదర్శనంగా విశ్లేషకులు ఈ పరిణామాలను చూస్తున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికలలో నాలుగు లోక్‌సభ స్థానాలను గెలుచుకోవడం ద్వారా బిజెపి పుంజుకుంది. నిజామాబాద్‌లో బీజేపీ అభ్యర్థి చేతిలో కేసీఆర్ కూతురు కవిత ఓటమి పాలైంది. దాంతో టీఆర్ఎస్ అప్రమత్తమైంది. ఆ తర్వాత దుబ్బాక ఉప ఎన్నిక, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ ప్రదర్శన టీఆర్ఎస్‌లో గుబులు రేపింది. ఇటీవల హుజూరాబాద్ ఉప ఎన్నికలో టీఆర్ఎస్ ఓటమి కేసీఆర్ కు పెద్ద షాక్ అని చెప్పాలి. తెలంగాణలో బీజేపీ ఎదుగుదల కేసీఆర్ ఆందోళనకు కారణం కావచ్చు. ఎన్‌డీఏ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అంశాల ప్రాతిపదికన పోరాడేందుకు టీఆర్ఎస్ ఇతర ప్రతిపక్ష పార్టీలతో చేతులు కలిపింది. బీజేపీ పట్ల టీఆర్ఎస్ మొన్నటి వరకు తటస్థ వైఖరిని అనుసరించింది. చాలా సందర్భాలలో కేంద్ర ప్రభుత్వ విధానాలను సమర్థించింది. బిల్లలుకు మద్దతిచ్చింది. లేదంటే వ్యూహాత్మక మౌనాన్ని ఆశ్రయించిందే తప్ప ఏనాడూ వ్యతిరేకత ప్రదర్శించలేదు. మోడీ సర్కార్‌ని విమర్శించటం పెద్దగా చేయలేదు. ఎన్నికల వేళ మాత్రమే పరస్పర విమర్శలకు పదను పెట్టాయి. ఎన్నికల తరువాత మళ్లీ షరా మామూలే అన్నట్లుగా ఇంతకాలం చెట్టపట్టాలు వేసుకుని తిరిగారు. ఇకపోతే మారిన రాజకీయాల నేపథ్యంలో ఇప్పుడు వివాదాస్పద సాగు చట్టాలు, లఖింపూర్ ఖేరీ దుర్ఘటన, విద్యుత్ సంస్కరణలు, పెరుగుతున్న ఇంధన ధరలు, చైనా దురాక్రమణతో పాటు ఇంకా అనేక అంశాలలో మోడీ ప్రభుత్వంపై కేసీఆర్ విరుచుకుపడుతున్నారు. పార్టీ ఇప్పటి వరకు అనుసరిస్తున్న తటస్థ వైఖరిని వదిలి పెట్టాలని పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చెప్పారు. ఎంపీలకు దీనిపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. వీరు ఇతర ప్రతిపక్ష పార్టీల సమన్వయంతో కేంద్రానికి వ్యతిరేకంగా తమ దాడిని తీవ్రం చేసారు. ఈ పార్లమెంట్ సమావేశాలను బహిష్కరించారు. నిజానికి, బీజేపీని టార్గెట్ చేస్తూ టీఆర్ఎస్ వ్యూహాత్మకంగా వరి కొనుగోలు అంశాన్ని తెరమీదకు తెచ్చింది. కాబట్టి దీనిని కేంద్రం వర్సెస్ టీఆర్ఎస్‌లా కాకుండా బీజేపీ మీద టీఆర్ఎస్ యుద్ధంగా చూస్తే బాగుంటుంది. ధాన్యం కొనుగోలు అంశంపై కొద్ది రోజులుగా బీజేపీని, కేంద్రాన్ని కేసీఆర్ దునుమాడుతున్నారు. రైతుల ధర్నాలు.. నిరసన కార్యక్రమాలు చేపట్టింది. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఆ పార్టీ ఎంపీలు దీనిపై గట్టిగానే పోరాడారు. ఈ పరిణామాలను బీజేపీ మరోలా తీసుకుంటోంది.

# నగరానికి నలువైపులా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు

## ఆస్పత్రుల నిర్మాణానికి రూ. 2,679 కోట్లు కేటాయింపు

హైదరాబాద్,ఏప్రిల్21: తెలంగాణ వ్యాప్తంగా వైద్య సౌకర్యాలను మెరుగుపరిచేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పించిన సంగతి



తెలిసిందే. ఇప్పటికే అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో అధునాతన సదుపాయాలు కల్పిస్తున్న కేసీఆర్.. హైదరాబాద్ నగరానికి నలువైపులా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణానికి నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో ఈ మూడు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మించనున్నారు. ఈ పక్రియలో భాగంగా ఎల్బీనగర్, అల్వాల్, సనత్‌నగర్‌లలో నిర్మించే ఆస్పత్రుల నిర్మాణానికి రూ. 2,679 కోట్లు కేటాయిస్తూ.. వైద్యారోగ్య శాఖ పరిపాలనపరమైన ఉత్తర్వులను గురువారం జారీ చేసింది. ఇప్పటికే గచ్చిబౌలిలో తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పేరుతో ఆస్పత్రిని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

రూ. 900 కోట్లతో ఎల్బీనగర్‌లో, రూ. 882 కోట్లతో సనత్‌నగర్‌లో, రూ. 897 కోట్లతో అల్వాల్‌లో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మించేందుకు నిధులు కేటాయిస్తున్నట్లు జీవో ఎంఎస్ 41లో పేర్కొన్నది. ఆస్పత్రుల నిర్మాణం కోసం టెండర్లు పిలవాలని ఆర్ అండ్ బీ శాఖను ఆదేశించింది. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని టీఎస్ఎంఎస్ఐడీసీని, డీఎంఈలకు వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆస్పత్రులకు స్వయంప్రతిపత్తి హోదా కల్పిస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. నగర శివార్లలో నల దిక్కులా నాలుగు సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రులు నిర్మాణం అయితే పెద్ద సంఖ్యలో రోగులకు వైద్య సేవలు అందిస్తోన్న గాంధీ, ఉస్మానియా, నిమ్స్ లపై ఒత్తిడి తగ్గనుంది. గచ్చిబౌలి, అల్వాల్, సనత్ నగర్, ఎల్బీనగర్‌లలో నిర్మించే ఈ ఆస్పత్రుల నిర్మాణం వల్ల జిల్లాల నుంచి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించవచ్చు. అల్వాల్‌లో ఏర్పాటు చేసే ఆసుపత్రికి సంగారెడ్డి, సిద్ధిపేట, ఆదిలాబాద్ జిల్లాల నుంచి వచ్చే రోగులు చక్కటి వైద్యం పొందే అవకాశం ఉంది. అదే రీతిలో ఎల్బీనగర్ ఆస్పత్రికి ఖమ్మం, నల్గొండ, సూర్యపేట జిల్లాల నుంచి వచ్చే రోగులు వైద్యం పొందే వీలుంది. అదే రీతిలో గచ్చిబౌలి, సనత్ నగర్ ఆస్పత్రులకు వచ్చే రోగులకు కూడా నాణ్యమైన వైద్య సేవలు అందనున్నాయి. గతంలో ఏదైనా అత్యవసర వైద్య సేవలు కావాలంటే నిమ్స్ కో, గాంధీకో తరలించాల్సిన పరిస్థితి ఉండేది. ట్రాఫిక్ కారణంగా అందాల్సిన వైద్యం సకాలంలో అందక రోగులు చనిపోయిన సందర్భాలు ఉన్నాయి. నగరం నలుదిక్కులా సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రుల నిర్మాణం పూర్తయితే జిల్లాల నుంచి అత్యవసర వైద్య సాయం కావాల్సిన రోగులకు ట్రాఫిక్ బెడద లేకుండా నగర శివార్లలోనే అత్యుత్తమ, అత్యవసర వైద్య సేవలు అందించే అవకాశం కలుగుతోంది. దీంతో పాటు గాంధీ, నిమ్స్, ఉస్మానియా ఆసుపత్రులకు రోగుల ఒత్తిడి తగ్గుతుంది.

# కేంద్ర నిధులపై కేటీఆర్ అసత్యాలు

## మోదీని విమర్శించే స్థాయా నీది

## కొకైన్ టెస్టుకు రావాలని సవాల్

## కేటీఆర్ తీరుపై మండిపడ్డ ఎంపీ అర్వింద్

హైదరాబాద్,ఏప్రిల్21: కేంద్ర నిధులపై కేటీఆర్ అసత్యాలు మాట్లాడుతున్నారని మంత్రి కేటీఆర్ తీరుపై ఎంపీ అర్వింద్ దుయ్యబట్టారు. మనిషి పిచ్చికుక్కను కరిస్తే కేటీఆర్ లాగే ఉంటాడని సటైర్ విసిరారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోదీని విమర్శించే స్థాయి కేటీఆర్‌కు లేదన్నారు. డ్రగ్ టెస్టుకు శాంపిల్స్ ఇచ్చేందుకు కేటీఆర్ రెడీగా ఉండాలని హెచ్చరించారు. తంబాకు టెస్ట్‌కు బీజేపీ నేత బండి సంజయ్‌ను తీసుకొచ్చే బాధ్యత తనదని ప్రకటించారు. 111 జీవోకు తూట్లు పొడిచి జన్వాడాలో కట్టిన ఫామ్‌హౌస్‌ను కూల్చేయాలన్నారు. బియ్యం బ్లాక్ మార్కెట్‌పై సీబీఐ విచారణ కోరే దమ్ము ప్రభుత్వానికి ఉందా? అని ప్రశ్నించారు. తనపై కవిత పోటీ చేస్తే మళ్లీ ఓడిస్తానని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తాయని అర్వింద్ జోస్యం చెప్పారు. కేంద్ర నిధులపై అవాస్తవాలు చెబుతున్నారంటూ ఎంపీ అర్వింద్ మంత్రి కేటీఆర్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ పై ఆయన వివాదాస్పద కామెంట్లు చేయడంపై మండిపడ్డారు. తంబాకు టెస్టుకు బండి సంజయ్?ను తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానన్న అర్వింద్.. కొకైన్ టెస్టుకు జుట్టు ఇచ్చేందుకు మంత్రి కేటీఆర్ సిద్ధమా అని సవాల్ విసిరారు. టీఆర్ఎస్ పార్టీ గొప్పలు చెప్పుకోవడం తప్ప చేసిందేమీ లేదని బీజేపీ ఎంపీ అర్వింద్ విమర్శించారు. అయ్యా కొడుకులది ఉత్త ప్రచారం మాత్రమేనని.. చేయని పనులు కూడా చేసినట్లు చెప్పి కేటీఆర్ డబ్బా కొట్టుకుంటున్నారని అన్నారు. ఉత్తర కుమారుడు, తుపాకీ రాముడు, బుడ్డర ఖాన్ లను మిక్స్ చేస్తే కేటీఆర్ అవుతాడని అందుకే



త్రిపాత్రాభినయం చేస్తున్నాడని అన్నారు. 111 జీవోకు తూట్లు పొడిచి జన్వాడాలో కట్టిన ఫాంహౌస్ ను కేటీఆర్ కూల్చివేయాలని అర్వింద్ డిమాండ్ చేశారు. తెలంగాణలో బియ్యం బ్లాక్ మార్కెట్ పై సీబీఐ విచారణకు ఎన్ఓసీ ఇచ్చే దమ్ము కేటీఆర్ కు ఉందా అని అర్వింద్ ప్రశ్నించారు. బండి సంజయ్ పాలమూరులో యాత్ర చేస్తున్నాడని ఎద్దేవా చేసిన కేటీఆర్.. తన నియోజకవర్గం సిరిసిల్లను వదిలి హనుమకొండలో ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కలిసి పోటీ చేస్తాయని.. ఈ మాట నూటికి నూరుశాతం నిజమవుతుందని అన్నారు.

### హద్దుమీరి మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్

**రాజ్యాంగం తెలియకుండా విమర్శలా**
**మండిపడ్డ బీజేపీ మహిళానేత రావుపద్మ**

హన్మకొండ,ఏప్రిల్21: మంత్రి కేటీఆర్ హద్దుమీరి మాట్లాడుతున్నారని, స్థాయిని మరచి విమర్శలు చేస్తున్నారని, విమర్శలు కూడా హుందాగా కాకుండా బజారు మనుషులు మాట్లాడుకునేలా చేయడం దారుణమని వరంగల్‌లో ఆయన చేసిన వ్యాఖ్యలను బీజేపీ మహిళా నేత రావు పద్మ తప్పుబట్టారు. గురువారం ఆమె ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ అనాలోచితంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆయన ఎక్కడ మాట్లాడినా బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయాలన్నారు. కేటీఆర్‌కు అసలు రాజ్యాంగం తెలుసా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో డ్రగ్స్, మద్యంపై ప్రభుత్వం తీసుకున్న చర్యలేవని నిలదీశారు. కోచ్ ఫ్యాక్టరీపై అసలు మంత్రికి అవగాహన ఉందా? అన్నారు. మోదీ, యోగి ఆస్తులెన్ని.. కేసీఆర్, కేటీఆర్ ఆస్తులెన్నో చర్చకు సిద్ధమా? అంటూ రావు పద్మ సవాల్ విసిరారు.మంత్రి కేటీఆర్ ఫ్రస్టేషన్‌లో అనాలోచితంగా మాట్లాడుతున్నారని రావు పద్మ అన్నారు. గురువారం కేటీఆర్ ఎక్కడ మాట్లాడినా బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేయాలని డీజీపీని కోరుతున్నామన్నారు. కేటీఆర్ నీకు అసలు రాజ్యాంగం తెలుసా అని ప్రశ్నించారు. కేంద్రం 42శాతం పన్ను వాటా రాష్ట్రానికి కేటాయిస్తుందని... రాష్ట్ర పన్నులు తమరు ఎక్కడ ఖర్చు చేశారని నిలదీశారు. యువతను డ్రగ్స్, మద్యం మత్తులో ముంచుతున్నారని... వీటిపై తమరు తీసుకున్న చర్యలేవని అడిగారు. గతంలో ఫ్లెక్సీలు వద్దని చెప్పి, ఎక్కడ పడితే అక్కడ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం ఏంటని బీజేపీ నేత అన్నారు. కోచ్ ఫ్యాక్టరీపై కేటీఆర్‌కు అసలు అవగాహన ఉందా అని ప్రశ్నించారు. మీ అబద్దాలకు ప్రకృతి కూడా సహకరించకుండా మీటింగ్‌కు ముందే మీ టెంట్ కూలింది. అసలు తెలంగాణ రాకపోతే నీకు మంత్రి పదవి ఎక్కడిది....?.మా నాయకుడు బిసి కావడం వల్లే విమర్శలు చేస్తున్నారు. మోడీ,యోగి ఆస్తులెన్ని... మీ ఆస్తులెన్నో చర్చకు సిద్ధమా...?. 300 కోట్ల అభివృద్ధి ఎక్కడ ఉంది...స్మార్ట్ సిటీకి మీ మ్యాచింగ్ గ్రాంట్ ఏమయ్యింది. ఓరుగల్లు నుండే మీ పతనం స్టార్ట్ అయ్యింది. ఒక మాస్టర్ ప్లాన్ లేకుండా నగర అభివృద్ధి ఎలా సాధ్యం అంటూ మంత్రి కేటీఆర్‌పై రావు పద్మ ప్రశ్నల వర్షం కురిపించారు.

# పెరుగుతున్న కేసులతో ప్రభుత్వం అప్రమత్తం

## కరోనా కట్టడికి జాగ్రత్తలే ముఖ్యం అన్న హెల్త్ డైరెక్టర్

## మాస్కులు ధరించడం, భౌతికదూరం పాటించడం ముఖ్యమని వెల్లడి

## తెలంగాణలో ఫోర్త్‌వేవ్ రాదని భరోసా

హైదరాబాద్,ఏప్రిల్21: రాష్ట్రంలో కరోనా పూర్తిగా కంట్రోల్‌లోనే ఉంది.. కానీ పక్క రాష్ట్రాల్లో కేసులు పెరుగుతున్నందున ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాల్సిందేనని రాష్ట్ర ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ శ్రీనివాస్ రావు స్పష్టం



చేశారు. దేశంలో కేసులు పెరుగుతున్న క్రమంలో ఆరోగ్యశ్శాఖ అప్రమత్తం అయ్యింది. మళ్లీ జాగ్రత్తలతపై ప్రజలను హెచ్చరించింది. మాస్కు ధరించకపోతే రూ. వెయ్యి జరిమానా విధిస్తామని చెప్పారు. మాస్కు ధరించి జాగ్రత్తలు పాటించడం ద్వారా కరోనాను అడ్డుకోగలమని అన్నారు. ఇతర రాష్ట్రాల్లో కరోనా పాజిటివ్ కేసులు పెరుగుతున్న క్రమంలో శ్రీనివాస్ రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా ఈ రెండు నెలల్లో భారీ సంఖ్యలో పెళ్లిళ్లు ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కరోనా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సీరో సర్వే ప్రకారం తెలంగాణలో ఫోర్త్ వేవ్ రాదని స్పష్టం చేశారు. అయినప్పటికీ ప్రతి వ్యక్తి మాస్కు ధరించడంతో పాటు, అర్హులైన వారు వ్యాక్సిన్ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భాగస్వామ్యం తో కొవిడ్‌ను నియంత్రించగలిగాం. రాబోయే రోజుల్లో కూడా ప్రజల సహకారం అవసరం ఉంటుందన్నారు. గుంపులు, సమూహాల్లో ఉన్నప్పుడు తప్పనిసరిగా మాస్కు ధరించాలి. రాష్ట్రంలో కరోనా కంట్రోల్‌లో ఉండటానికి కారణం వ్యాక్సినేషన్ పక్రియనే అని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా తీసుకున్న జాగ్రత్తల వల్ల కరోనాను పూర్తిగా నిరోధించ గలిగామని శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. ఢిల్లీ, హర్యానా, యూపీతో పాటు పక్క రాష్ట్రాల్లో కేసులు పెరుగుతున్న దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి. ప్రతి ఒక్కరూ స్వీయ జాగ్రత్తలు పాటించాలి. పెళ్లిళ్లు, ఇతర ఫంక్షన్లు, ప్రయాణాలను చేసుకోవచ్చు.. కానీ మాస్కు ధరించాలి. వ్యాక్సిన్ తీసుకోవాలి. ఫోర్త్ వేవ్ నుంచి బయటపడాలంటే మాస్కు, వ్యాక్సిన్ తప్పనిసరి అని స్పష్టం చేశారు. కేంద్రం ఆదేశాల ప్రకారం.. 60 సంవత్సరాల పైబడిన వ్యక్తులందరికీ ప్రతి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో బూస్టర్ డోసు ఇస్తున్నామని తెలిపారు. రెండో టీకా తీసుకొని 9 నెలలు పూర్తయిన వారు మూడో డోసు తీసుకోవాలని సూచించారు. 12 నుంచి 17 ఏండ్ల వయసున్న పిల్లలు రెండో డోసు తీసుకోవాలి. 18-59 ఏండ్ల వయసు వారికి ఉచితంగా బూస్టర్ డోసు పంపిణీకి కేంద్రంతో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సంప్రదింపులు జరుపుతుందని డీహెచ్ శ్రీనివాస్ రావు వెల్లడించారు. ప్రజల అజాగ్రత్తల కారణంగగానే రాష్ట్రంలో మళ్లీ కరోనా కేసులు పెరుగుతున్నాయని శ్రీనివాస్ తెలిపారు. చైనా, తైవాన్, ఈజిప్టు వంటి దేశాలతో పాటు ఢిల్లీ, హర్యానా, యూపీలో కరోనా కేసులు పెరుగుతున్నాయని చెప్పారు. తెలంగాణలో కరోనా అదుపులోనే ఉందని పేర్కొన్నారు. రోజుకు 20-25 కరోనా కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. కరోనా నిబంధనలు పాటించాలని డీహెచ్ సూచించారు. ఫోర్త్‌వేవ్‌పై అనేక అనుమానాలు ఉన్నాయని, సీరో సర్వే ప్రకారం తెలంగాణలో ఫోర్త్ వేవ్ రాదని డీహెచ్ తెలిపారు.

# కౌన్సిలర్ రవినాయక్ దారుణహత్య

## విచక్షణారహితంగా గొడ్డళ్లతో నరికివేత

మహబూబాబాద్,ఏప్రిల్21: జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. మహబూబాబాద్ 8వ వార్డు కౌన్సిలర్ బానోత్ రవినాయక్ దారుణ హత్యకు గురయ్యారు. గురువారం ఉదయం 11 గంటల సమయంలో మహబూబాబాద్ పట్టణంలోని పత్తిపాక ప్రాంతంలో ఈ సంఘటన జరిగింది. పత్తిపాకలో నూతనంగా నిర్మించుకుంటున్న ఇంటి పనులను పరిశీలించేందుకు వెళ్లిన రవినాయక్‌పై కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు గొడ్డళ్లతో విచక్షణా రహితంగా దాడి చేశారు. మెడ భాగంలో దాడి జరగడంతో రవి తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో రవిని చికిత్స నిమిత్తం స్థానికులు ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రవినాయక్ హాస్పిటల్ తీసుకొచ్చిన తర్వాత ప్రాణాలు కోల్పోయినట్లుగా వైద్యులు నిర్ధారించారు. రవినాయక్ మృతదేహాన్ని ప్రస్తుతం పోస్టుమార్టంకు తరలించారు. కొద్దిరోజులుగా కొంతమంది నేతలతో బానోత్ రవినాయక్ తీవ్రంగా విభేదిస్తూ వస్తున్నట్లు తెలుస్తోంది. తనకు ప్రాణహాని ఉందని కూడా స్వయంగా కొంతమంది తన సన్నిహితులతో రవినాయక్ పేర్కొన్నట్లు సమాచారం. ఈక్రమంలోనే రవినాయక్ హత్యకు గురికావడం గమనార్హం. రవినాయక్‌కు భార్య పూజ, ముగ్గురు పిల్లలున్నారు. కౌన్సిలర్ హత్యకు సంబంధించి పోలీసులు దర్యాప్తు వేగం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని ఎస్పీ శరత్ పవర్ చంద్ర పరిశీలించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి అనుమానితులు వివరాలు తెలుసుకున్నారు. ప్రాథమికంగా రవినాయక్ హత్యకు రాజకీయ ప్రమేయం లేదని నిర్ధారించారు. రవి హత్య 11.30 నుండి 12 గంటల మధ్యలో జరిగిందని, పత్తిపక నుండి వెళుతున్న రవి మొదటి ట్రాక్టర్ తో అడ్డగించి, కారులో వచ్చిన వాళ్ళు గొడ్డలితో దాడి చేసినట్లు, ఈ సంఘటనతో సంబంధం ఉన్న ఇద్దరు నిందితులను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఆర్థిక లావాదేవీల వివాదమే హత్యకు కారణమని ప్రాథమిక విచారణలో నిర్ధారణకు వచ్చినట్లు మహబూబాబాద్ ఎస్పీ శరత్ పవర్ చంద్ర తెలిపారు. ఈ హత్య ఛేదించేందుకు 4 పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని, దర్యాప్తు వేగం పెంచామని ఆయన తెలిపారు. ఈ దాడి సమయంలో రవినాయక్ ఒంటరిగా ఉన్నాడని, దాడి చేసిన అనంతరం దుండగులు పరారయ్యారని, వీరిలో ఇప్పటికే ఇద్దరు అనుమానితులను గుర్తించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. వారిని అదుపులోకి తీసుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించినట్లు తెలిపారు.

## జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో

## ప్రశ్నపత్రం ఒక్క రోజు ముందే

# విద్యార్థుల చేతికి

మొదటి పేజీ తరువాయి..

పాఠశాలలకు పంపిస్తారు. పరీక్ష రోజు పది నిమిషాల ముందు వాటిని తెరిచి, విద్యార్థులకు ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తారు. కాని జగిత్యాల జిల్లా లోని పలు మండలాలలో ప్రశ్నపత్రాలు ఒక్కరోజు ముందే విద్యార్థులకు అందుతున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయి. మల్యాల మండలంలో గత మూడు రోజులుగా ఒక్కరోజు ముందుగానే వాట్సప్ లో ప్రశ్నపత్రాలు చక్కర్లు కొడుతున్నాయనే వార్తలు వచ్చాయి.

ఒక్కరోజు ముందు సాయంత్రం వాట్సప్ లో చక్కర్లు కొట్టడంతో, మల్యాల మండల విద్యాధికారి మండలంలోని పాఠ్శాలలను తనిఖీ చేసి అంతా సవ్యంగానే ఉందని తేల్చేశారు. ఈ పేపర్లు మల్యాల నుండి కాదు మరెక్కడి నుండో వస్తున్నాయని స్థానికులు చెపుతున్నారు. అవి ఎక్కడి నుండో తెలియలేదు.

కానీ మళ్ళీ ఈ సాయంత్రం యాధావిధిగా, శుక్రవారం జరగాల్సిన కొన్ని పరీక్షలకు సంభందించిన ప్రశ్నాపత్రాలు వాట్స్ ఆప్ గ్రూప్ లలో దర్శనమిచ్చాయి. విద్యార్థుల సామర్థ్యం, పై తరగతులకి వెళ్ళడానికి ప్రభుత్వం నిర్వహించే పరీక్షలపై విద్యాశాఖ పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనబడుతుందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పరీక్షలకి ఒక్కరోజు ముందే మరుసటి రోజు ప్రశ్నాపత్రం విద్యార్థులకి చేరిపోతున్నాయి. వాట్సప్ లో ప్రశ్నాపత్రం చక్కర్లు కొడుతుండంతో ఎక్కడినుండి లీక్ అవుతుందని తలలు ఉపాధ్యాయులు,విద్యాశాఖ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. జగిత్యాల జిల్లా మల్యాల మండలమలో వార్షిక పరీక్షలు ఒక్కరోజు ముందుగానే విద్యార్థులకు చేరిపోతుంది.

### గుజరాత్‌కు లోకో రైలు ప్రాజెక్టు

# తెలంగాణకు మొండిచేయా ?

మొదటి పేజీ తరువాయి..

రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు.

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం అయిన తెలంగాణలో రైల్వే పరంగా అనేక పనులు చేపట్టేందుకు అవకాశాలు ఉన్నా, అన్ని రకాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం ఉన్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వినోద్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాలకు మాత్రమే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, కేవలం ఉత్తరాది రాష్ట్రాలకే పెద్ద పీట వేస్తోందని వినోద్ కుమార్ పేర్కొన్నారు. గుజరాత్ రాష్ట్రం దాహోద్ జిల్లాలో రూ. 21,969 వేల కోట్ల వ్యయంతో చేపట్టనున్న రైల్వే లోకో మోటివ్ యూనిట్ కు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిన్న శంకుస్థాపన చేశారని ఆయన గుర్తు చేశారు.

వరంగల్ జిల్లాలోని కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కానీ, ఇతర ఏదైనా రైల్వే సంబంధిత యూనిట్ ను ఏర్పాటు చేయాలని దశాబ్దాలుగా పోరాటం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కాంగ్రెస్ దారిలోనే బీజేపీ ప్రభుత్వం నడుస్తోందని ఆయన తెలిపారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న విధంగా ఆరు నెలల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో రైల్వే పరంగా పలు మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉన్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ లో ఏర్పాటు కావాల్సి ఉన్న వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ గ్లోబల్ సెంటర్ ఫర్ ట్రెడిషనల్ మెడిసిన్ ను కరేంద్ర ప్రభుత్వ మంత్రివర్గం వెన్నుపోటు పొడిచి దీనిని గుజరాత్ రాష్ట్రం జామ్ నగర్ కు తరలించిందని వినోద్ కుమార్ ఆరోపించారు. రైల్వే పరంగా హైదరాబాద్ - బెంగళూరు, హైదరాబాద్- వరంగల్, హైదరాబాద్- విజయవాడ, హైదరాబాద్- నాగ్ పూర్ రూట్లలో ఇండస్ట్రియల్ కారిడార్, డిఫెన్స్ కారిడార్ లైన్లను మెరుగు పర్చడం లేదశని, హైదరాబాద్ లో ఫార్మా సిటీ, నేషనల్ డిజైన్ సెంటర్, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లకు తగిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రం పట్ల వివక్షత విడనాడి తక్షణమే రైల్వే ప్రాజెక్టులను మంజూరు చేయాలని, వివిధ పథకాలకు నిధులను విడుదల చేయాలని వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు

# హైదరాబాద్‌లో హైటెక్ సెక్స్‌రాకెట్

**ఉగాండా వాసుల గుట్టురట్టు చేసిన పోలీసులు**
**ప్రత్యేక యాప్ ద్వారా వ్యభిచారం నిర్వహణ**

హైదరాబాద్,ఏప్రిల్21: నగరంలో కొత్తరకం సెక్స్‌రాకెట్ గుట్టురట్టయింది. హైటెక్ రీతిలో సెక్స్ రాకెట్‌ను నడుపుతున్న ఉగాండా దేశీయులను హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. సెక్స్‌రాకెట్ కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించినట్లు గుర్తించారు. ఇందులో ఉగాండా దేశీయులతో పాటు అందరూ వీఐపీలే ఉన్నట్లు సమాచారం. బ్యాంక్ యాప్‌లో సెక్యూరిటీ మాదిరిగా సెక్స్ రాకెట్ కోసం ఉగాండా దేశీయులు ప్రత్యేక సెక్యూరిటీని ఏర్పాటు చేశారు. ఫ్లాట్‌కు వచ్చే విటులు తప్పనిసరిగా ప్రత్యేక కోడ్ వాడితేనే ఎంట్రీ ఉంటుంది. సీక్రెట్ కోడ్‌ను ఎంటర్ చేస్తేనే విటులను కలిసేందుకు నిర్వాహకులను అనుమతిస్తారు. నగరంలో ఇలాంటి హైటెక్ రీతిలో సెక్స్ రాకెట్ బయటపడటంతో పోలీసులు సైతం షాక్‌కు గురయ్యారు. టెక్నాలజీ ఆధారంగా సెక్స్ రాకెట్ నడుపుతున్న ఉగాండా దేశానికి చెందినవారిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సెక్స్ రాకెట్ విషయాలను తెలుసుకొని పోలీసులు విస్తుపోయారు..! సాధారణంగా సీక్రెట్ కోడ్‌లను డేటా ట్రాన్స్‌ఫర్, డేటా షేరింగ్, ఈమెయిల్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ లాగిన్ చేయడానికి వినియోగిస్తున్నారు. కానీ ఈవిధంగా సెక్స్ రాకెట్‌కు ఉపయోగించడం ఇదే తొలిసారి అని పోలీసులు చెబుతున్నారు. ఉగాండా దేశీయులు సెక్స్ రాకెట్ నిర్వహణకు ప్రత్యేక సెక్యూరిటీని ఏర్పాటు చేశారు. సీక్రెట్ కోడ్ ఎంటర్ చేస్తేనే ఎవరినైనా లోపలికి అనుమతిచ్చే విధంగా ఏర్పాట్లు చేసుకున్నారు. పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు కస్టమర్ ఆథెంటికేషన్ కోసం సీక్రెట్ కోడ్‌లు ఉపయోగించడం ఇదే తొలిసారిగా పోలీసులు గుర్తించారు. పోలీసులకు అందిన సమాచారం ఆధారంగా... నార్సింగిలోని ఓ ఫ్లాట్‌పై ఆకస్మిక దాడి చేశారు. అక్కడ నలుగురు ఉగాండా దేశానికి చెందినవారిని పోలీసులు గుర్తించారు. వారిలో ముగ్గురు సెక్స్ వర్కర్లు ఉన్నారు. వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టగా.. ఒక డేటింగ్ యాప్ ద్వారా కస్టమర్, నిర్వాహకులు సంప్రదింపులు జరిపినట్టుగా తెలుసుకుని పోలీసులు ఆశ్చర్యపోయారు. కస్టమర్ డబ్బులు చెల్లించడానికి ఒప్పుకున్న తర్వాత.. ఒక ఫ్లాట్‌లోని మహిళ వద్దకు వెళ్లేందుకు నిర్వాహకులు కోడ్‌ను షేర్ చేస్తారు. కస్టమర్ అక్కడికి వెళ్లి సీక్రెట్ కోడ్‌ను ఎంటర్ చేస్తేనే మహిళ వద్దకు వెళ్లేందుకు సదరు వ్యక్తికి అనుమతి ఉంటుంది. ఆ తర్వాత నిర్వాహకులు కస్టమర్ మొబైల్ ఫోన్ నుంచి వారి సంప్రదింపు వివరాలు, ఇతర సమాచారాన్ని తొలగిస్తారు. తద్వారా కస్టమర్ ఆ డేటాను దుర్వినియోగం చేయడం వీలు లేకుండా పోలీసులకు సాక్ష్యాలు దొరకకుండా ఉండేలా జాగ్రత్తపడతారు. వ్యభిచార గఅహాన్ని నిర్వహిస్తున్న ఉగాండా మహిళతోపాటు కస్టమర్‌ను కూడా నిందితులుగా చేర్చినట్టుగా పోలీసులు తెలిపారు. కస్టమర్లకు వల వేస్తున్న ఉగాండాకు చెందిన మరో వ్యక్తి పరారయ్యాడు. అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పుష్కర స్నానం ఆచరించిన మంత్రి సత్యవతి

## పుష్కరాలు తరలివస్తున్న భక్తులు

భూపాలపల్లి,ఏప్రిల్21: మంత్రి సత్యవతి రాథోడ్ ప్రాణహిత పుష్కర పుణ్యస్నానం ఆచరించారు. గురువారం ఉదయం మహదేవ్పూర్ మండలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద పుష్కర స్నానం చేశారు. అనంతరం కాళేశ్వరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి దర్శనానంతరం ఆలయ అర్చకులు మంత్రికి ఆశీర్వచనం అందించారు. మంత్రి వెంట భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమాణారెడ్డి కూడా ఉన్నారు.ప్రాణహిత పుష్కరాలు 9వ రోజుకు చేరాయి. కోటపల్లి (మం)అర్జున గుట్ట వద్ద పుష్కర ఘాట్‌కు భక్తులు పోటెత్తారు. ఏపీ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. సరైన సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆహారం, మజ్జిగ, మంచినీటిని దాతలు అందిస్తున్నారు. వేమనపల్లిలోని పుష్కర ఘాట్‌లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు.



## అంగన్వాడీలకు పోషన్ అభియాన్ శిక్షణ

**కథలాపూర్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో అంగన్వాడీలకు హెల్త్ సూపర్ వైజర్, ఐ.సి.డి.ఎస్ అధికారులు శిక్షణ కల్పించారు. ఈ శిక్షణలో ఐ.ఎల్.ఎ మాడ్యుల్ మూడు అంశాలపై అవగాహన కల్పించారు. ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవడం వల్ల మహిళల్లో రక్తహీనత తగ్గించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఎక్కువ ఆహారం తీసుకోవడం వల్ల కలిగే నష్టాలు శరీరంలో జరిగే మార్పులపై వివరించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల పోషణ స్థాయి శిశువు పుట్టినప్పటి నుంచి వెయ్యి రోజుల వరకు శిశు పోషణ వంటి అంశాలపై అంగన్వాడీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ లు జ్యోతి, పార్వతీ, అంగన్వాడీ సూపర్ వైజర్ రాధిక, తిరుమల, ప్రశాంత్, మహేందర్, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా, రుద్రంగి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల పనులను తనిఖీ చేసిన జడ్పీటీసీ గట్ల మినయ్య, మండల అధికార ప్రతినిధి ఉప్పులూటీ గణేష్.



కరీంనగర్ నగరపాలక సంస్థ పారిశుద్ధ్య వాహనాల పార్కింగ్ కొరకు 14 వ డివిజన్ సప్తగిరి కాలనీలో నూతనంగా నిర్మించిన 'మున్సిపల్ వెహికల్ పార్కింగ్ షెడ్' ను ప్రారంభించిన బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ నగర మేయర్ వై. సునీల్ రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్, స్థానిక కార్పొరేటర్ దిండిగాల మహేష్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, కార్పొరేటర్లు.

### మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్
## ఆవరణలో రైతు ఐక్యవేదిక

**మెట్‌పల్లి, ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా రైతు నాయకులు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... ఈనెల 25 న కేటీఆర్ గండి హనుమాన్, కోరుట్ల లో జరిగే ప్రోగ్రామ్ లో జగిత్యాల జిల్లాలోని రైతులంతా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రిగా ఉండి జిల్లాలో ఉన్న ఏకైక సుగర్ ఫ్యాక్టరీ మూసివేసిన మంత్రి కేటీఆర్ ని అడ్డుకుని తీరుతామని, రైతులు రైతు నాయకులు తెలిపారు. అంతేకాకుండా సీఎం కేసీఆర్ యాసంగి వరి వేయవద్దని ప్రభుత్వం ఒక్క గింజ కూడా యాసంగి ధాన్యం కొనుగోలు చేయదని ఏదైనా కంపెనీతో ఒప్పందం ఉంటే వేసుకోవాలని అని చెప్పిన రైతులను సీఎం మాట విని 50% రైతులు వరి ధాన్యం వేయలేదని వేయని రైతులకు ఎకరాన



20 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే ముత్యంపేట చక్కెర ఫ్యాక్టరీ తెరిపించాలని రైతు ఐక్యవేదిక గా పునరుద్ధరణ కమిటీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పన్నాల తిరుపతిరెడ్డి, మామిడి నారాయణరెడ్డి, పునరుద్ధరణ కమిటీ అధ్యక్షులు గురిజాల రాజారెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, సాయి రెడ్డి, వాకిటి సత్యం రెడ్డి, మల్లయ్య, కొడిపల్లి గోపాల్ రెడ్డి, లింగారెడ్డి, ఏనుగు తిరుమల్, తుకారాం గౌడు, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 24న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు

**కథలాపూర్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** ఈనెల 24న మోడల్‌స్కూల్ ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ తాటికొండ నరేష్ తెలిపారు. 6వ తరగతి ప్రవేశాలకు ఆదివారం ఉదయం 10:00 గంటల నుండి 12:00 గంటల వరకు, 7, 10వ తరగతి ప్రవేశాలకు మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ప్రవేశపరీక్షలు నిర్వహించబడుతాయని ఆయన తెలిపారు. విద్యార్థులందరూ హాల్‌టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకొని పరీక్ష సమయానికన్నా ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## యాదవుల ఐక్యత కోసం పాటుపడుతున్న జిల్లా అధ్యక్షులు

**చిల్పూర్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** అఖిల భారత యాదవ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు బనుక సిద్ధిరాజ్ యాదవ్ కి ఘన స్వాగతం పలికిన కొండపూరం గ్రామానికి సర్పంచ్ లోడం రజిత రవిందర్ యాదవ్, మరియు యంపిటిసి మారబోయిన అయిలమ్మ ఏల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో యాదవుల ఐక్యత కోసం అఖిల భారత యాదవ మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు సిద్ధిరాజ్ యాదవ్ కు యాదవులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. దీనికి యాదవుల ఐక్యత చూసి ఇదే



స్ఫూర్తి అన్ని గ్రామాలలో ఐక్యత కోసం పని చేద్దాం అలాగే రాజకీయంగా రాజ్యాదికార ఆకాంక్ష తో పని చేద్దాం అని మాట్లాడటం జరిగింది. యాదవులకు ఏ సమస్యలు వచ్చిన ముందు వరుసలో వుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రదాన కార్యదర్శి గాలి రాజు యాదవ్, మండల కార్యదర్శి కొండా వెంకన్న యాదవ్, మారబోయిన సంపత్ యాదవ్, వెంకన్న యాదవ్,కార్యదర్శి కె రాజయ్య యాదవ్, యం సమ్మయ్య యాదవ్, జి. సమ్మయ్య యాదవ్, యం. సురేష్ యాదవ్, కూమార్ యాదవ్, తదితరుల పాల్గొన్నారు.

### రాజ్యాంగం పట్ల జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి చేసిన
## వ్యాఖ్యలకు బి.ఎస్.పి. నిరసన

**జనగామ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** బీఎస్పీ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి వెంకటస్వామి ఆధ్వర్యంలో జనగామ కేంద్రంగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి



రాజ్యాంగం పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలపై అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఎస్పీ అధ్యక్షులు తాళ్లపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ.... పవిత్రమైన భారత రాజ్యాంగాన్ని మార్చాలని , జనగామ ఐ.కె.పి సెంటర్లో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి వ్యాఖ్యానించడాన్ని ఆయన ఖండించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారంగానే తెలంగాణ సిద్ధించిందని, అంతే కాకుండా ఎక్కడో పుట్టి ఈ జనగామకు వలస వచ్చిన ముత్తిరెడ్డి లాంటి ఎంతో మంది నేడు స్వేచ్ఛగా, హక్కుతో రాజ్యం పరిపాలిస్తున్నారంటే అది రాజ్యాంగం అంబేద్కర్ పెట్టిన భిక్ష అని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ రాజ్యాంగం పట్ల మాట్లాడిన అహంకారపూరిత విధానమే, నేడు ముత్తిరెడ్డి మాటలకు కారణమని అన్నారు. వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని, బేషరతుగా క్షమాపణలు చెప్పాలని, రాబోయే రోజుల్లో, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు తమ ఓటుతో బుద్ధి చెప్పి బహుజన రాజ్యం సాదించబోతున్నామని వెంకటస్వామి వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో బీఎస్పీ జనగామ జిల్లా కో-ఆర్డినేటర్ నిర్మల రత్నం, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రేమ్ సింగ్, పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఉపేందర్ , జిల్లా ప్రచార కార్యదర్శి, జనగామ నియోజకవర్గ అధ్యక్షుడు తుర్కపెల్లి కుమార్, పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్, స్టేషన్ ఘన్‌పూర్ నియోజక వర్గ ఇంచార్జ్ లు, బుట్టి సురేష్ యాదవ్, ఇరుగు మహేందర్, వేలేరు మండల కన్వీనర్ మోకినపల్లి చక్రపాణి, రఘునాథ్ పల్లి కన్వీనర్ జీలుకర దివాకర్, నర్మెట్ట మండల కన్వీనర్ ప్రశాంత్ పాల్గొన్నారు.

## శ్రీ ఉగ్ర నరసింహస్వామి జయంతి ఉత్సవాలు

**సికింద్రాబాద్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ ఆర్. పీ. రోడ్డులో ఉన్న ప్రాచీన చరిత్ర కలిగిన ఉగ్ర నరసింహాస్వామి జయంతి ఉత్సవాలను వచ్చే నెల మే 14 న నిర్వహిస్తున్నట్లు ఆలయ వంశపారంపర్య నిర్వహకులు, పండితులు రఘురామ్ దాస్ తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



**ఆలయ విశేష చరిత్ర:**

200 ఏండ్ల క్రితం సికింద్రాబాద్ ఆర్ పీ రోడ్డు ప్రాంతంలో స్వయంభూగా వెలసిన ఉగ్రనరసింహాస్వామి భక్తుల కోర్కెలు తీర్చుతూ, వారి పాలిట కొంగు బంగారంలా మారారు. రెండు శతాబ్దాల క్రితం విశాలమైన స్థలం కలిగిన ఉగ్ర నరసింహాస్వామి దేవస్థానం నిజాం నవాబుల కాలంలో ఆక్రమణకు గురైంది. అప్పటి పాలకులు ఆలయానికి చెందిన 60 శాతం వరకు భూములను తీసుకొని, రోడ్డు వేయగా, ప్రస్తుతం ఆల యానికి 40 శాతం స్థలం మాత్రమే మిగిలింది. రఘురామ్ దాస్ వంశ పూర్వీకుల సాయంతో నిర్మించబడిన ఈ ఆలయం లో ప్రస్తుతం రఘురామ్ దాస్ తన వృద్ధాప్యంలో కూడ ఆలయ పూజారిగా, ఆలయ నిర్వాహకులుగా పనిచేస్తూ, స్వామి వారి సేవలో తరిస్తున్నారు.

**కోరి వచ్చే భక్తుల పాలిట కొంగు బంగారంగా...**

విశ్వాసంతో, శుచి, శుభ్రతతో, ఆధ్యాత్మిక చింతన, పవిత్ర మనసుతో ఆలయానికి వచ్చే భక్తుల మనోవాంఛను తీర్చుతున్న ఉగ్రనరసింహాస్వామి సన్నిధానం రోజు, రోజుకి దేదీప్యమానంగా వెలుగుతోంది. ఉగ్రనరసింహా స్వామి వారిపై భారం వేసి, ఆధ్యాత్మిక చింతనతో మనస్పూర్తిగా భక్తులు కోరే కోర్కెలను స్వామి వారు తప్పకుండా తీర్చుతారన్న నమ్మకం గత శతాబ్దాల కాలం నుంచి ఉంది.

**మే 14న ఉగ్రనరసింహాస్వామి జయంతి ఉత్సవాలు:**

వచ్చే నెల మే 14 న ఉగ్ర నరసింహాస్వామి జయంతిని పురస్కరించుకొని ఉగ్రనరసింహాస్వామి దేవస్థానంలో ఉత్సవాలను నిర్వహించడానికి నిర్ణయించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అలంకరణ, స్వామి వారికి విశేష పూజలు జరుగుతాయని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

కావున స్వామి వారి సేవలో తరించాలనుకునే భక్తులు తమ శక్తి మేర ఉగ్రనరసింహా స్వామి వారి ఉత్సవాల నిర్వహణకు విరాళాలు పంపించి, ఉగ్ర నరసింహాస్వామి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు. ఉగ్రనరసింహ స్వామి వారి జయంతి ఉత్సవాల నిర్వహణకు విరాళాలు పంపగోరు భక్తులు తమ విరాళాలను గూగుల్ పే / ఫోన్ పే ద్వారా 8885561777 నంబర్ కు (ఫణిరాజగోపాల్) పంపాలని నిర్వాహకులు భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## జనగామలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

**జనగామ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** ఎం.ఎస్.పి, ఎం.ఎస్.ఎఫ్, ఎం.ఇ.ఎఫ్,వి.హెచ్.పి.ఎస్ అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి




యాదగిరి వ్యాఖ్యలకు నిరసనగా జనగామ చౌరస్తాలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నిరసన ప్రదర్శన కార్యక్రమం ఎం.ఎస్.పి మండల కన్వీనర్ పాలమాకుల శ్రావణ్ కుమార్ మాదిగ అధ్యక్షత వహించగా ఎం.ఇ.ఎఫ్ జాతీయ సంయుక్త కార్యదర్శి చెప్పాల ప్రసాద్ మాదిగ, ఎం.ఎస్.ఎఫ్ జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య, ఎం.ఎస్.ఎఫ్ నేత రాగల్ల ఉపేందర్ మాదిగలు అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ.... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మార్చాలని మాట్లాడిన ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జనగామ శాసనసభ్యుడిగా ఉండడం అవమానకరమని అన్నారు. కనీస అవగాహన లేకుండా మాట్లాడిన మాటలను ఉపసంహరించుకొని తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా మాట్లాడడం అత్యంత హేయమైనదని మండిపడ్డారు. తక్షణమే క్షమాపణలు చెప్పాలని లేకపోతే మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో వి.హెచ్.పి.ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్రు నగేష్, ప్రజా సంఘా నేతలు మహేందర్, కరుణాకర్, రాజు, కాంతి రాము మాదిగ, సమన్న, అంజయ్య, ఐలాన్న, విజయ్ పాల్గొన్నారు.

## రైతులందరికీ కిసాన్ క్రెడిట్ కార్డులను అందజేయాలి

**చిగురుమామిడి ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ ద్వారా పీఎం కిసాన్ లబ్ధిదారులందరికీ రుణ సదుపాయం కల్పించడానికి కిసాన్





క్రెడిట్ కార్డులను జారి చేయాలని కరీంనగర్ నాబార్డ్ క్లస్టర్ ఇంచార్జ్ ఏజీఎం ఆనంద్ పాట్నా తెలిపారు.గురువారం కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పలు శాఖల అధికారులతో నాబార్డ్ ఇన్చార్జ్ ఏజీఎం ఆనంత్ సమావేశం నిర్వహించారు. అన్ని బ్యాంకుల వారు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ఒక ప్రత్యేక కౌంటర్ ద్వారా పీఎం కిసాన్ లబ్ధిదారుల నుండీ దరఖాస్తులు స్వీకరించి 14 రోజుల్లో కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేయాలని ప్రత్యేక శిబిరంలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ఈ ప్రత్యేక శిబిరంలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు, పశు సంరక్షణ అధికారి, రెవెన్యూ శాఖ, మత్స్యశాఖ, పంచాయతీ కార్యదర్శి, ఇఎన్ ఆర్ఎల్ఎం ప్రాజెక్టు అధికారి ఇపిఎన్ పిఎం కిసాన్ లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, క్రెడిట్ కార్డు మేళ ద్వారా రైతులకు మూడు లక్షల రూపాయల వరకూ రుణ సదుపాయం బ్యాంకుల ద్వారా కల్పించడం జరుగుతుందని తెలిపారు. క్రెడిట్ కార్డు ద్వారా రుణ సదుపాయం పొందిన రైతులకు ఎలాంటి యూజర్ చార్జీలు ఉండవని, కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం బ్యాంకు బ్రాంచీల వారు కిసాన్ క్రెడిట్ కార్డులు పొందాలని పీఎం కిసాన్ లబ్ధిదారుల జాబితా జాబితాను తయారుచేసి,సంబంధిత అధికారులకు పిఎం కిసాన్ లబ్ధిదారులకు పీఎం కిసాన్ పోర్టల్ ద్వారా ఎస్ఎంఎస్ లు సంబంధిత బ్యాంకు శాఖలకు వెళ్లి కిసాన్ క్రెడిట్ కార్డులు పొందవలెనని చెప్పడం అవుతుందన్నారు. పీఎం కిసాన్ లబ్ధిదారులు అందరికీ పంట రుణంలను అందజేయడంతో పాటు పశుపోషణ కోళ్ల పెంపకం చేపల పెంపకం మనకు సంబంధించిన మూల ధన అవసరాలను బ్యాంకుల ద్వారా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ కరీంనగర్ కలెక్టర్ ఆఫీస్ అధికారులు పి. అనంత్, పి. మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

### స్వరాజ్య పాదయాత్రకు సంఘీభావంగా
## సంతకం చేసిన దాసరి ప్రవీణ్ కుమార్ నేత

**చిగురుమామిడి ఏప్రిల్ 21 ( ప్రజామంటలు):** బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్య స్థాపన కోసం దళిత శక్తి ప్రోగ్రాం రాష్ట్ర



అధ్యక్షులు విశారదన్ మహరాజ్ చేపట్టిన 10,000 పది వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్రకు సంఘీభావంగా మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి దాసరి ప్రవీణ్ కుమార్ నేత సంఘీభావంగా తన సంతకాన్ని చేసి మద్దతు తెలిపారు. శంకరపట్నం మండలం బిఎస్పి కన్వీనర్ చందు సంఘీభావంగా సంతకం చేశారు. 10,000 (పది వేల) కిలోమీటర్ల పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసుకొని బహుజన రాజ్యానికి బాటలు వేయాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి జిల్లా అధ్యక్షుడు నరేష్, మండల ఉపాధ్యక్షుడు సురేష్, బీఎస్పీ నాయకులు బోట్ల రవీందర్, ఆర్. నరేష్, సతీష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



### శాలాక్షి షాపింగ్ మాల్‌ను
## ప్రారంభించిన 'జబర్దస్త్ టీం'

**రుద్రంగి ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో నూతనంగా విశాలాక్షి షాపింగ్ మాల్ ఏర్పాటు చేయగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి జబర్దస్త్ టీమ్ సభ్యులు ముఖ్యఅతిథిగా హాజరై సందడి చేశారు. మండల కేంద్రంలోని ఇందిరాచౌక్ ఏరియాలో షాపింగ్ మాల్ ఏర్పాటు చేయగా గురువారం జబర్దస్త్ టీం సభ్యులైన చలాకి చంటి, వెంకీ మంకీ, నూకరాజు, ఫైమా తదితర జబర్దస్త్ టీం సభ్యులు హాజరై సందడి చేశారు. జబర్దస్త్ సభ్యులను చూసేందుకు రుద్రంగి మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, నాయకులు తిరుపతి, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం కోసం ఎదురుచూపు

**గొల్లపల్లి ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** గొల్లపెల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనికి చెందిన చెవులమద్ది లక్ష్మి కుమారుడు చెవులమద్ది ప్రశాంత్ (22) వయసు అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయి అష్టకష్టాలు పడుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర అనారోగ్యంతో భాదపడుతుండగా చికిత్స చేసుకొవటానికి అర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం స్థానికుల ద్వారా



తెలుసుకున్న సామజిక సేవకుడు చౌటపెల్లి తిరుపతి తన వంతు సహయంగా 1000 రూ"లు అందించారు దాతలు స్పందించి అతని ఆరోగ్యం బాగుచేసుకొవటానికి తోచిన సహయమ్ చేసి ఆరోగ్యం భాగుచేసుకొవటానికి సహకరించాలని ఈ సందర్భంగా చౌటపెల్లి తిరుపతి కోరారు. ఇట్టి కార్యక్రమంలో అంకం భూమయ్య, చౌటపెల్లి రఘునందమ్, అంకమ్ రవి, ఎనగందుల సాయిక్రిష్ణ, గుండేటి మనోహర్, అంకమ్ రాజు, నక్క విజయ్, మద్దూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తులు

**ధర్మపురి ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** మండలములోని మగ్గిడి ఆదర్శ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరమునకు ప్రవేశ పరీక్ష ఈ ఆదివారము 22వ తేదీన నిర్వహిస్తున్నారు. వచ్చే విద్యా సంవత్సరమునకు 6వ తరగతిలో 10 సీట్లు మరియు 7వ తరగతి నుండి 10 వ తరగతిలో ఖాళీ వున్న సీట్ల కొరకు ఫిబ్రవరిలో ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. ధర్మపురి మండలములోని విద్యార్థులందరూ కూడా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ముత్యం బుచ్చన్న కోరారు.

## ధర్మపురి దేవస్థానంలో అడిషనల్ కలెక్టర్ పూజలు

**ధర్మపురి ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** ధర్మపురి దేవస్థానంలో గురువారం జగిత్యాల జిల్లా (స్థానిక సంస్థల) అడిషనల్ కలెక్టర్ తిరుకోవెల వినోద్ కుమార్ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం అధికారులు,



అర్చకులు, వేద పండితులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సాంప్రదాయం ప్రకారం స్వాగతించారు. అనంతరం అర్చకులు, ఆశీర్వచనం ఇవ్వగా, దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, స్వామివారి శేషవస్త్ర, ప్రసాదం, చిత్రపటం అడిషనల్ కలెక్టర్ కు అందించారు. దేవస్థానం అర్చకులు నంబి నరసింహ మూర్తి, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ, మున్సిపల్ కమిషనర్ రమేష్, దేవస్థానం రెనవేషన్ కమిటీ సభ్యులు అక్కనపల్లి సురేందర్ వేముల నరేష్ పాల్గొన్నారు.



సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్. పాల్గొన్న తెరాస ప్రజా ప్రతినిధులు



సైదాపూర్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్. పాల్గొన్న జెడ్పీటీసీ గోపాల్ రావు, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్, సైదాపూర్ సర్పంచ్ కొండ గణేష్ తదితరులు

## వెంకటేశ్వర్లు మృతి సీపీఐకి తీరని లోటు

### ఎర్రజెండా కప్పి నివాళులు

**జనగామ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** సీపీఐ జనగామ జిల్లా సీనియర్ నాయకులు, ఆర్ ఎం పి గా చిల్పూర్ మండలం కొండా పూర్ గ్రామంలో సీపీఐ పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన భీమానాథం వెంకటేశ్వర్లు గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి భీమానాథం మరణం పార్టీకి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి అన్నారు. 87 సంవత్సరాల వయస్సులో భీమా



నాథం పార్టీ గురించే ఆలోచించే వారని, 1966 నుండి సీపీఐ నాయకులుగా ఉంటూ గ్రామ, మండల స్థాయిలో పార్టీ విస్తరణకు ఎంతో కృషి చేశారని అన్నారు. వీరికి 3 కుమారులు వారిలో పెద్ద కుమారుడు హన్మకొండ కోర్టులో సీనియర్ లాయర్ గా, సిపిఐ నాయకులుగా పనిచేస్తున్నారన్నారు. మరణ వార్త తెలియగానే కొండాపూర్ వెళ్లి మృతదేహం ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించిన వారిలో సి.హెచ్. రాజారెడ్డి, పాతూరి సుగుణమ్మ, ఆది సాయన్న, మంగళంపల్లి జనార్దన్ తదితరులు ఉన్నారు.

## 'హృదయోదయం' పుస్తకాన్ని అందజేసిన 'కొట్టె శ్రీలత'

**జనగామ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** జనగామ జిల్లా చౌడారం కస్తూరిభా బాలికల విద్యాలయం, తెలుగు అధ్యాపకురాలు కొట్టె శ్రీలత (హృదయస్పందన) కలం నుండి జాలువారిన కవితల పుస్తకం "హృదయోదయం" పుస్తకాన్ని జనగామ జిల్లా కవులు, కళాకారులకు గురువారం నాడు జనగామలో



అందజేశారు. పుస్తకాన్ని అందుకుని అభినందనలు తెలిపిన వారిలో జనగామ జిల్లా కవులు కళాకారులు జి. కృష్ణ, పెట్లోజు సోమేశ్వరాచారి, చిలుమోజు సాయికిరణ్, లగిశెట్టి ప్రభాకర్, బుదారపు లావణ్య ఉన్నారు.



కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ సోదరుడు మరియు మానకొండూర్ సీఐ కృష్ణారెడ్డి సోదరుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్. టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సూడా చైర్మన్ జీ.వి. రామకృష్ణారావు, రాష్ట్ర ఇఫ్కో డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి

## ప్రధానమంత్రి ఎక్స్ లెన్సీ అవార్డ్ అందుకున్న జనగామ కలెక్టర్ శివలింగయ్య

**జనగామ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా పౌర సేవకులు చేసిన ఆదర్శప్రాయమైన పనిని గుర్తించి, రివార్డ్ చేయడానికి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో ఎక్సలెన్స్ కోసం ప్రధానమంత్రి అవార్డులను ఏర్పాటు చేసింది. ఈ పథకం నిర్మాణాత్మక పోటీని ప్రోత్సహిస్తుంది. ఇన్నోవేషన్, రెప్లికేషన్ తో పాటు ఇన్స్టిట్యూషనలైజేషన్ ఆఫ్ బెస్ట్ ప్రాక్టీసెస్. గ్రూప్‌లో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో ఎక్సలెన్స్, 2019కి ప్రధానమంత్రి అవార్డును అందుకున్న తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో భారత ప్రభుత్వ కార్యక్రమం "ఇ-నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్‌ను విజయవంతంగా అమలు చేసినందుకు జిల్లా కలెక్టర్ శివలింగయ్య కు ప్రతిభ పురస్కారం దక్కింది. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు సకాలంలో చేరవేయడంలోను, ఆయా పథకాలపై




ప్రజలను అవగాహన పరచి చైతన్య పరచడంలోను అధికారులను సంఘటిత పరచి అమలుకు అంకితభావంతో కృషి చేస్తూ భారత దేశంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన జనగామ జిల్లా కలెక్టర్ గా విశేష ప్రతిభ చూపిన జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ను ప్రధానమంత్రి ఎక్స్ లెన్సీ అవార్డ్ వరించింది. ఈ అవార్డ్ ను గురువారం సివిల్స్ సర్వెంట్స్ డే ను పురస్కరించుకుని కలెక్టర్ శివలింగయ్య ప్రధానమంత్రి ఎక్స్ లెన్స్ అవార్డ్ ను న్యూ ఢిల్లీ లో అందుకోవడం జిల్లా ప్రజలందరికీ గర్వకారణం. ఇకముందు కూడా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో కలెక్టర్ గా విజయాలు సాధించాలని, ఇలాంటి అవార్డులు మరిన్ని అందుకోవాలని ఆకాంక్షిద్దాం.

## సింగరేణిని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

### కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన

**మంచిర్యాల,ఏప్రిల్21:** సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలపై కార్మిక లోకం భగ్గుమన్నది. బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణ ప్రయత్నాలపై రగిలిపోతున్న బీజేపీ, దాని అనుబంధ సంఘాల నాయకులకు అడుగడుగున అడ్డుకుంటున్నారు. బీఎంఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన సింగరేణి యాత్రలో భాగంగా మందమర్రి ఏరియాలోని కాసిపేట గనికి వచ్చిన నాయకులకు కార్మికులు చుక్కలు చూపించారు. సమావేశంలో బీఎంఎస్ నేతలు ప్రసంగిస్తుండగా కార్మికులు, టీబీజీకేఎస్ నాయకులు అడ్డుకున్నారు. గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. జై తెలంగాణ అంటూ వెళ్లిపోవాలని డిమాండ్ చేశారు. బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను, ఇన్‌కంటాక్స్ రద్దుపై స్పష్టమైన విధానాన్ని తెలిపే వరకు గనుల్లోకి రావద్దని స్పషం చేశారు. ఏ ముఖం పెట్టుకుని వచ్చారని నిలదీశారు. దీంతో చేసేదేంలేక బిఎంఎస్ నాయకులు వెనుదిరిగి వెళ్లిపోయారు.

## ఉపాధిహామీ చట్టం రక్షణ కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తాం

**కరీంనగర్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** పోరాడి సాధించుకున్న ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఉపాధిహామీ చట్ట రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం




బికెయంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గరిమ అగర్వాల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ.... ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం గత బడ్జెట్ సమావేశాలలో కేటాయింపుల్లో కోత పెట్టి దేశ వ్యాప్తంగా గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు పని కల్పించకుండా చేస్తూ వారి జీవితాలను ఆర్థికంగా విధ్వంసం చేయడానికి కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఉపాధిహామీ చట్టం బలోపేతం కావాలంటే రెండున్నర లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని అన్నారు. అలాగే 200 రోజులు పని దినాలు కల్పించి వారి కూలీ రేట్లను పెరుగుతున్న ధరలకను గుణంగా 600 రూపాయలకు పెంచాలని అన్నారు. పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించి గ్రామాల్లో పోస్ట్ ఆఫీస్ ల ద్వారా వేతనాలు ఇవ్వాలని, సమ్మర్ అలవెన్స్ రద్దు చేసే సర్కులర్ తో పాటు రెండు సార్లు ఫొటో అప్లోడ్ చేసే సర్కులర్ 333 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మంచినీటి సౌకర్యం, గ్లూకోజ్ పౌడర్, నీడ సౌకర్యం కల్పించి పని ముట్లతో పాటు మెడికల్ కిట్లు అందజేయాలని,ప్రమాద భీమా 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, వైద్యాన్ని అన్ని ఆసుపత్రుల్లో ఉచితంగా చేయించాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పనుల కల్పించడం కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు జరపాలని, అసెంబ్లీ సమావేశాలలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్, జిల్లా సహాయ కార్యదర్శి కూన రవి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవం....ఆధ్యాత్మిక శోభితం..

**ఘనంగా స్కందగిరి స్వర్ణబంధన కుంభాభిషేకం**

**హాజరైన గవర్నర్ తమిళిసై, మంత్రి తలసాని**

**వేలాది మంది భక్తులతో పొటెత్తిన స్కందగిరి**

**పోలీసుల భారీ బందోబస్తు**

**సికింద్రాబాద్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** సిటీ నడిబొడ్డున ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక క్షేత్రం లోని స్కందగిరి శ్రీసుబ్రహ్మణ్యస్వామి



ఆలయంలో గురువారం స్వర్ణబంధన కుంభాభిషేకం ఘట్టం అంగరంగ వైభవంగా, వేద పండితుల శాస్త్రోక్త మంత్రపఠనాల మధ్య కన్నుల పండువగా జరిగింది. కంచికామకోటి 70 వ పీఠాధిపతి శ్రీ శంకర్ విజయేంద్ర సరస్వతీ స్వామి ఆధ్వర్యంలో జరిగిన కుంభాభిషేకం ఉత్సవాలకు రాష్ట్ర గవర్నర్ తమిళిసై, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ లు హాజరై, ఉత్సవ పూజల్లో పాల్గొన్నారు. ఉదయం 9.23 నుంచి 10.08 గంటల మధ్య ఆలయ విమాన గోపురం వద్ద జరిగిన స్వర్ణబంధన కుంభాభిషేకం విశేష పూజల్లో స్వయంగా గవర్నర్ తమిళిసై కంచి కామకోటి పీఠాధిపతి శ్రీశంకర విజయేంద్ర



సరస్వతీ స్వామి, వేద పండితులు పాల్గొన్నారు. ఆలయంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి మూలవిరాట్టుతో సహా సుందర వినాయక్, లక్ష్మీదేవి, పలు దేవతాల విగ్రహాల పున: ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వేదమంత్రోశ్చరణాల మధ్య నిర్వహించారు. కుంభాభిషేకం క్రతువు ముగిసిన అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామి



ప్రధాన ఆలయంలో పీఠాధిపతి తో కలసి, గవర్నర్, మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా పీఠాధిపతి, గవర్నర్ లు నవగ్రహ ప్రదర్శన చేశారు. ఆలయ ప్రాంగణంలో మంత్రి తలసాని గవర్నర్ తమిళిసై ను శాలువా కప్పి సత్కరించారు. పీఠాధిపతి వీరికి ఆశీర్వచనాలు చెప్పారు. కొద్ది సేపు పీఠాధిపతి తో కలసి గవర్నర్, మంత్రులు ముచ్చటించారు. సాయంత్రం స్వామి అలంకారం, దీపారాధన, మహా అభిషేకం, శ్రీవల్లీ శ్రీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణోత్సవం జరిగాయి. అనంతరం శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వెండి రథం ఊరేగింపు కార్యక్రమాలు జరిగాయి. కుంభాభిషేకం కార్యక్రమాలకు వేలాది మంది భక్తులు హాజరై, స్వామి వారి ఉత్సవాలను తిలకించారు. భక్తుల రద్దీతో స్కందగిరి పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఆలయ విమాన గోపురంలోని కలశాల దర్శనానికి భక్తులు ఆసక్తి చూపారు. చుట్టుపక్కల నున్న అపార్ట్మెంట్ల నుంచి జనాలు ఆలయ విమాన గోపురాన్ని దర్శించుకోవడం కనిపించింది. ఉత్సవాలల్లో ఆలయ సనాతన ధర్మ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ కృష్ణన్ రాజమణి, ఆలయ వేద పండితులు, మేనేజర్ రాంబాబు తో పాటు తమిళనాడు నుంచి వచ్చిన వందలాది మంది అర్చకులు, వాలంటీర్లు, సిబ్బంది పాల్గొన్నారు. గోపాలపురం ఏసీపీ సుధీర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## "గుండెపోటుతో గవర్నర్ అటెండర్ మృతి"

**పద్మారావునగర్‌లో విషాద ఘటన**

**ఉత్సవాల్లో పాల్గొని తిరిగి వెళ్తుండగా ఘటన**

**సికింద్రాబాద్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** స్కందగిరి శ్రీసుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన స్వర్ణబంధన



కుంభాభిషేకం ఉత్సవాల్లో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ సహాయకుడు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన చోటుచేసుకొంది. చిలకలగూడ ఇన్స్పెక్టర్ నరేశ్, గవర్నర్ సెక్యూరిటీ సిబ్బంది కథనం ప్రకారం..స్కందగిరి ఆలయ వేడుకల్లో పాల్గొనడానికై గవర్నర్ తన కాన్వాయ్ తో గురువారం ఉదయం వచ్చారు. గవర్నర్ తిరిగి వెళ్ళిపోయే సమయంలో ముందుగా ఆలయం నుంచి బయటకు వచ్చిన గవర్నర్ సహాయకుడు రాజ్ కుమార్ (47) తీవ్ర అస్వస్థతకు గురై, గాలి ఆడటం లేదంటూ అసహాయక స్థితిలో కాన్వాయ్ లోని ఓ కారులో తన వైట్ షర్ట్ (యూనిఫామ్) విప్పేసి, కూర్చుండిపోయాడు. అక్కడే ఉన్న గోపాలపురం ఏసీపీ సుధీర్ గమనించి, వెంటనే తన సిబ్బందిని పురమాయించి రాజ్ కుమార్ కూర్చున సీటును రిలాక్స్ ఉండేందుకు వెనక్కి జరిపారు. అచేతన స్థితిలో ఉన్న రాజ్ కుమార్ గుండెనొప్పితో బాధపడుతున్నట్లుగా గమనించిన ఓ కానిస్టేబుల్ అతడి చాతీని గట్టిగా అదిమాడు. అయినా ఫలితం లేకపోవడంతో వెంటనే ఏసీపీ సుధీర్ సూచనల మేరకు అదే కారులో పద్మారావునగర్ లోని పల్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే రాజ్ కుమార్ పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి వైద్యుల సూచన మేరకు గాంధీ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే రాజ్ కుమార్ చనిపోయినట్లు గాంధీ వైద్యులు నిర్ధారించినట్లు ఇన్స్పెక్టర్ నరేశ్ తెలిపారు. డెడ్ బాడిని వెంటనే రాజ్భవన్ కాలనీకి ప్రత్యేక అంబులెన్స్‌లో తరలించారు. ఆకస్మాత్తుగా జరిగిన ఈ సంఘటనతో గవర్నర్ కాన్వాయ్ సిబ్బంది, పోలీసులు షాక్ తిన్నారు.

## గైదిగుట్టలో పోలీస్ నేస్తంపై అవగాహన సదస్సు

**రుద్రంగి ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం గైదిగుట్ట గ్రామంలో ఎస్ఐ భూక్య విజయ్ ఆధ్వర్యంలో వినూత్నంగా "పోలీస్ నేస్తం" అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు క్షేత్రస్థాయిలో పలు



అంశాలపై అవగాహన కల్పించడానికి తగిన చర్యలు చేపడుతున్నారు. జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు ఈ రోజు గైదిగుట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన పోలీస్ నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా ఎస్.ఐ. విజయ్ మాట్లాడుతూ.... ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలతో మమేకం కావడం జరిగిందని, గ్రామ ప్రజల దగ్గరి నుండి వారి అభిప్రాయాలను తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రజలు వారి గ్రామంలో ఉన్న సమస్యలు చెప్పుకోవడం జరిగింది అని వాటి పైన త్వరలోనే యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది అన్నారు. గ్రామంలో ఉన్న పాత కేసులు, పాత గొడవల, రోడ్ అసిడెంట్స్, మొదలగు సమస్యలు చెప్పారని వాటిపైన యాక్షన్ తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా ప్రజలకు రోడ్ భద్రత, ట్రాఫిక్ రూల్స్, సీసీ కెమెరాల ఉపయోగం, సైబర్ నేరాలు, సోషల్ మీడియా, గల్ఫ్ సమస్యలు, డయల్ 100, షీ టీమ్స్ మొదలగు అంశాల మీద ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళలకు ఎలాంటి ఆపద వచ్చిన జిల్లా షీ టీం నెంబర్ 7901132113 కు కంప్లీట్ చేయవచ్చు అని ఇది మహిళ స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని అన్నారు. అదేవిధంగా సోషల్ మీడియాలో అనవసర పోస్ట్ లు పెట్టకూడదని వాట్స్ అప్ గ్రూపు లలో వచ్చే మెసేజ్ లు ఇతరులకు పంపకుడదాని అన్నారు. జిల్లాలో సోషల్ మీడియా సెల్ వాట్స్ అప్ నెంబర్ 6303922572 ఉందని దీని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## దళిత రత్న మల్లిగారి రాజుకు సన్మానం

**జనగామ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** జనగామ పట్టణ వాసి, మల్లిగారి రాజు కు దళిత రత్న అవార్డు రావడం పట్ల సామాజిక కార్యకర్త వంగ భీమ్ రాజు గురువారం జనగామలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా భీమ్ రాజు మాట్లాడుతూ.... మల్లి గారి



రాజన్న జనగామ జిల్లాలో ఓటు హక్కుపై ప్రజల్లో చైతన్యం కలిగించారని, అత్యవసర సమయంలో 82 సార్లు రక్తదానం చేశారన్నారు. కరెన్సీపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పోటో కరెన్సీ నోటు పై ముద్రించాలని ఢిల్లీ వెళ్ళి అమరణ నిరాహార దీక్ష చేపట్టారని అన్నారు. కరోనా కష్టకాలంలో బాధపడుతున్న ప్రజలకు అంబులెన్స్ సర్వీస్ అందించి ప్రాణాలు కాపాడారని, మరణిస్తే వారి కుటుంబ సభ్యులు ఎవరూ ముందుకు రాకపోతే తానే దగ్గరుండి దహన సంస్కారాలు నిర్వహించారని అన్నారు. అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన మల్లి గారి రాజుకి దళిత రత్న అవార్డు ప్ర భుత్వం ఇవ్వడం సేవలకు తగిన గౌరమని అన్నారు.

## పశు వైద్యం కోసం ప్రత్యేక అంబులెన్స్..

### 1962 నెంబర్‌కు కాల్ చేస్తే క్షణాల్లో.... "లేదు"

**తరిగొప్పుల ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** పశు సంరక్షణకై పశు వైద్య సంచార వాహనాన్ని కేటాయించినప్పటికీ మూగజివాలకు పాడి పశువులకు 1962 వాహనం సరైన సమయంలో అందుబాటులోకి రావడం



లేదు జిల్లాలో 1962 వాహనాలు 3 ఉన్నాయి. వాట్టితో వైద్యం అందుబాటులో లేదు కావున మండలానికి ఒక్క వాహనం ఏర్పాటు చేయాలి పశుశాంవర్త శాఖ మండలాల పరిధిలో సేవలు అందించడం కోసం ప్రారంభించారు. జిల్లా లో మరియు మండలంలో పశువుల హాస్పిటల్ లో ఖాళీ పోస్టులు చాలా వరకు ఉన్నాయి, వాటిని వెంటనే పూర్తి చేసి మండలాల్లోని పలు గ్రామాల్లో పశువులకు వ్యాధులు సంక్రమిస్తే, అందుబాటులో సరైన వైద్యం అందక అదిక సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయి. ఈ సంచార పశు వైద్య అంబులెన్స్ రాకతో ఆ కష్టాలు తీరనున్నాయి. 1962 నెంబర్?కి కాల్ చేస్తే సంచార పశు వైద్య అంబులెన్స్ మీ వాకిట్లోకి వచ్చి వైద్యం అందిస్తుంది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపిన ప్రభుత్వం 1962కి ఫోన్ చేస్తే రెండు గంటలు మూడు గంటల కానీ రావడం లేదు తెలిసి తెలియని వైద్యంతో టీకాలు గోలీలు వేయడం వల్ల పశువులు చాలా వరకు మృత్యువాత పడుతున్నాయి. మండలానికి ఒక అంబులెన్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## మంత్రి ప్రొద్బలంతోనే సనత్ నగర్‌లో భూకబ్జాలు

### మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి ఆరోపణ

**సికింద్రాబాద్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** సనత్ నగర్ నియోజకవర్గం ఎస్.ఆర్. నగర్ పరిధిలోని బాపూనగర్ కమ్యూనిటీ హాల్ పక్కన ఉన్న ఖాళీ స్థలానికి సంబందించిన వివాదం పై అధికార పక్ష నాయకులు నోరు మెదపక పోవడం దారుణమని మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి విమర్శించారు. ఈ స్థల వివాదంపై పత్రికల్లో పెద్ద



ఎత్తున వార్త కథనాలు వస్తున్నప్పటికి స్థానిక ఎమ్మెల్యే, మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు. 2014 నుంచి సనత్ నగర్ సెగ్మెంట్ లో అనేక ఖాళీ స్థలాల విషయంలో మంత్రి జోక్యం చేసుకోవడం సాధారణంగా మారిందన్నారు. అనేక చోట్ల ప్రభుత్వ స్థలాలుగా బోర్డులు ఉన్నాయన్నారు. 2015 లో ఎన్.వో.సీ. ఇప్పించుకొని, కొంత మంది టీఆర్ఎస్ నేతలు సేల్ డీడ్ చేసుకున్నారని తనకు సమాచారం ఉందన్నారు. మీడియాలో వచ్చిన స్థల కథనాలకు మంత్రి సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ జోనల్ కమిషనర్ రవికిరణ్ కు బాపునగర్ కు చెందిన స్థానికులు వినతిపత్రం సమర్పించారు. ఈమేరకు ఈ విషయమై పూర్తి స్థాయి విచారణ జరిపించి, స్థానికులకు న్యాయం చేయాలని మర్రి శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. సనత్నగర్ నియోజకవర్గంలో మంత్రి ప్రోత్సహం తోనే భూ కబ్జాదారులు రెచ్చి పోతున్నారని ఆరోపించారు.

## పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే నిర్మించాలి

### - బిజెపి కౌన్సిలర్ మాడవెని నరేష్

**కోరుట్ల టౌన్ 21 (ప్రజామంటలు):** పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను వెంటనే నిర్మించి ఆర్జిదారులకు మంజూరు చేయాలని కోరుతూ గురువారం డబుల్ బెడ్ రూమ్ డ్రా కార్యక్రమంలో పట్టణ తహాశీల్దార్ రాజేష్ కు బిజెపి కౌన్సిలర్ మాడవెని నరేష్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ పట్టణంలో 1372 మంది లబ్ధిదారులకు గాను కేవలం ఏడేళ్ల నుండి 80 ఇళ్లను పూర్తి చేసి



గురువారం డ్రా పద్ధతిలో 66 ఇళ్లను మాత్రమే పేదలకు పంపిణీ చేశారని పేర్కొన్నారు. మిగిలిన లబ్ధిదారులకు ఇంకెన్నేళ్ళు పడుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే కోరుట్లలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం జాప్యం జరుగుతుందని ఆరోపించారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి వెంటనే మిగిలిన ఇళ్ల నిర్మాణం చేపట్టి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సొంత జాగలు ఉండి ఇండ్లు లేని వాళ్ళు, ఇండ్లు కట్టుకునేందుకు నేరుగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల వరకు ఆర్థిక సాయం చేస్తమని లబ్ధిదారులు తమకు నచ్చినట్టు ఇండ్లు కట్టుకోవచ్చని ఎలక్షన్ సభలన్నింటిలోనూ ఈ హామీ ప్రకటించారని అన్నారు. టీఆర్ఎస్ మేనిఫెస్టోలోనూ సైతం పేర్కొన్నారన్నారు. కానీ రెండోసారి టీఆర్ఎస్ సర్కారు ఏర్పాటై రెండున్నర ఏళ్లు దాటినా ఈ హామీ ఊసే లేదన్నారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పేదవాళ్ళ సొంతింటి కళ నెరవేర్చాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



# గవర్నర్ వైఖరిపై మంత్రి వ్యాఖ్యలు చేసి 24 గంటలు గడవక ముందే..

### ఒకే వేదికపై గవర్నర్, మంత్రి

### హాట్ టాపిక్‌గా మారిన స్కందగిరి భేటి

**సికింద్రాబాద్ ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** గత కొంతకాలంగా ప్రగతి భవన్ కు రాష్ట్ర గవర్నర్ కు గ్యాప్ పెరుగుతు వస్తున్న నేపద్యంలో గురువారం స్కందగిరి ఆలయ ఉత్సవ కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై, మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ లు ఒకే వేదిక పంచుకోవడం చర్చనీయాంశంగా మారింది. మంత్రి బుధవారం తెలంగాణ భవన్ లో గవర్నర్ వైఖరిపై మీడియాతో మాట్లాడి 24 గంటలు గడవక ముందే గవర్నర్ తో కలసి గురువారం ఒకే కార్యక్రమంలో పాల్గొనడం చాలామంది ఆసక్తిగా గమనించారు. పైగా గవర్నర్ ను స్కందగిరి ఆలయంలో మంత్రి శాలువాతో సత్కరించడం గమనార్హం. ఆలయంలో శ్రీసుబ్రహ్మణ్యస్వామి సన్నిధానంలో గవర్నర్ పూజలు చేస్తున్న సమయంలో ఆలయానికి వచ్చిన మంత్రి తలసాని లోనికి వెళ్ళకుండ చాలా సేపు మెట్ల పైనే నిరీక్షించడంపై పలువురు చర్చించుకున్నారు. అనంతరం ఆలయ ఆఫీస్ లో కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి ని కలుసుకొని, ఆశీర్వచనాలు తీసుకున్న గవర్నర్, మంత్రి ఇద్దరు పక్కపక్కనే కూర్చొని, స్వామితో సంభాషించారు.

### పార్టీలో సీనియార్టీకన్నా..

# సిన్సియార్టీకే ప్రాధాన్యం

### సీనియర్లు ఓటేయించలేకపోతే ఏం లాభం

### 40శాతం యువతకు ప్రాధాన్యమిస్తాం

### సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చంద్రబాబు వెల్లడి

**అమరావతి,ఏప్రిల్21:** వైసీపీ ప్రభుత్వ వైఖరితో తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి పునర్నిర్మాణానికి అందరూ కలిసి రావాలని టీడీపీ శ్రేణులకు టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ భవన్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సమాజ హితం కోసం టీడీపీ అవసరముందని పేర్కొన్నారు. తటస్థులు, సామాన్యులు పార్టీలో చేరేందుకు ముందుకు రావాలని, ప్రభుత్వానికి భయపడితే తిరిగి కోలుకోలేనంతగా దెబ్బతింటామని అన్నారు. పార్టీలో సీనియార్టీని గౌరవిస్తామని, సిన్సియార్టీని గుర్తిస్తామని వెల్లడించారు. పార్టీలో సీనియార్టీ ఉన్నా ఓట్లు వేయించలేని పరిస్థితి ఉంటే ఏం లాభమని అన్నారు. ఓట్లు వేయించలేని సీనియర్లకే ప్రాధానమిస్తే ప్రతిపక్షంలోనే ఉంటామని వివరించారు. 40 శాతం యువతకు సీట్లిద్దామన్న పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. పార్టీలో పనిచేసే యువనేతలనూ గుర్తించి అవకాశాలిస్తామని స్పష్టం చేశారు. కొందరు సీనియర్ నేతల వారసులు రాజకీయాల్లోకి వచ్చారని, ఇంకొందరు ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకుంటున్నారన్నారు. సీనియర్ నేతల వారసులే కాదు.. తటస్థ యువకులనూ పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని చంద్రబాబు అన్నారు. పార్టీలో పని చేసే యువ నేతలనూ గుర్తిస్తామని, అవకాశాలిస్తామని స్పష్టం చేశారు. సభ్యత్వ నమోదు.. పార్టీ సంస్థాగత ఎన్నికలు ఓ పద్ధతిగా చేపట్టడం టీడీపీ ఆనవాయితీ అని అన్నారు.

ఒక్క సెకండులోనే 8,700 మంది సభ్యత్వం కోసం అప్రోచ్ అయ్యారని చంద్రబాబు అన్నారు. చంపేసినా ఫర్వాలేదు.. జై జగన్ అనే నినాదం చేయనంటూ చంద్రయ్య అనే కార్యకర్త చనిపోయారని, చంద్రయ్య లాంటి కార్యకర్తలే టీడీపీకి బలమని అన్నారు. నిజమైన కార్యకర్తలకు సరైన గౌరవం లభించడం లేదనే బాధ కొందరిలో ఉందని, ఆ బాధను తప్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. శక్తిని బట్టి డొనేషన్లు ఇవ్వాలని, సమాజ హితం కోసం టీడీపీ అవసరం ఉందని, అందుకే డొనేషన్లు కొరుతున్నామన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ గతంలో ఇచ్చే వాళ్లని, ఇప్పుడు ప్రభుత్వం ఇవ్వలేకపోతోందన్నారు. పార్టీకి డొనేషన్లు వస్తే.. సీఎం రిలీఫ్ ఫండ్ దక్కని వారిలో కొంత మందికైనా సాయం చేయొచ్చునని చెప్పారు. ఏపీకి గత మూడేళ్లల్లో భారీ డామేజ్ జరిగిందని, రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పార్టీలో ఏ పదవులు రావాలన్నా సభ్యత్వంతోనే ముడిపడి ఉందని అన్నారు. వాట్సాప్ ద్వారా సభ్యత్వాన్ని రూపొందించుకోవాలని ప్రణాళిక చేశామని నారా లోకేశ్ తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కళా వెంకట్రావు, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కోసం పవన్ భరోసా యాత్ర

### జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్

**గుంటూరు,ఏప్రిల్21:** ఆంధ్రప్రదేశ్‌లో రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ రైతు భరోసా యాత్రలను నిర్వహిస్తున్నారని జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. తెనాలిలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏపీలో ప్రభుత్వం రైతులకు ఎలాంటి మేలు చేయక పోవడం వల్ల గుంటూరు జిల్లాలో ఏడు రోజుల్లో నలుగురు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆరోపించారు. రైతుల ఆత్మహత్యల విషయంలో ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రైతులను ఆదుకునేం దుకు ఈనెల 25న పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడిలో పవన్ పర్యటించనున్నారని ఆయన వెల్లడించారు.

# రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా అభివృద్ధి చేస్తా

### ప్రతి నియోజకవర్గంలో స్పోర్ట్స్ క్లబ్

### కొద్దిగంటల్లోనే పోయిన మంత్రి రోజా ఫోన్ గుర్తింపు

**తిరుపతి,ఏప్రిల్21:** రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్‌గా అభివృద్ధి చేస్తానని మంత్రి రోజా ప్రకటించారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ క్రీడల్లో సరైన ప్రోత్సాహం లేకపోవడంతో వెనుకబడి పోతున్నారని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో స్పోర్ట్స్ క్లబ్ అభివృద్ధి చేస్తామన్నారు. స్పోర్ట్స్ ఆడడం వల్ల మానసిక స్థైర్యం వస్తుందని రోజా తెలిపారు. ఇటీవల పర్యటన, సాంస్కృతిక, యువజన సర్వీసులు శాఖ మంత్రిగా రోజా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. నూతన మంత్రి రోజా సెల్‌ఫోన్ చోరీకి గురైంది. దీంతో గాభరా పడ్డ పోలీసులు ఫోన్ ట్రాక్ ద్వారా గుర్తించి కొద్ది గంటల్లోనే మంత్రి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. తిరుపతిలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రోజా ఇవాళ తిరుపతికి వచ్చారు. అక్కడ ఉన్న ఆలయ దర్శనంతో పాటు మరికొన్ని కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చివరగా క్రీడలపై ఎస్వీ వర్సిటీలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఇక్కడ తన సెల్‌ఫోన్ కనబడటం లేదని గుర్తించి ఫిర్యాదు చేయడంతో పోలీసులు అలర్ట్ అయ్యారు. ఫోన్ ఎక్కడుందో తెలుసుకోవడానికి ముందుకు కాల్ చేయగా దొంగిలించిన వ్యక్తి కాల్‌ను లిఫ్ట్ చేయకపోవడంతో పోలీసులు తమ విచారణను మరింత వేగిరం చేశారు. ఫోన్ ట్రాకింగ్ విధానం ద్వారా ఫోన్ ఎస్వీ కళాశాలలోనే ఉందని గుర్తించి ఆ దిశగా విచారణ చేపట్టారు.చివరకు ఎస్వీయూలో ఒప్పంద ఉద్యోగి నుంచి ఫోన్‌ను స్వాధీనం చేసుకుని మంత్రికి అందజేయడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఆరపేట మాదిగ యువకులు ఓ మహిళపై దాడి

### నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్

**మెట్ పల్లి ఏప్రిల్ 22 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండల కేంద్రంలో ఆరాపేట 5వ వార్డ్ ఎమ్మార్పీఎస్ మెట్ పల్లి మండల ఇన్చార్జి దయ్యాల హనుమంతు ఆధ్వర్యంలో ఆరా పేట గ్రామ మాదిగ సంఘ భవనంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుమల గంగారం మాదిగ మాట్లాడుతూ.... జగిత్యాల జిల్లా మెట్పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఐదవ వార్డు అయిన ఆరపేట గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ గ్రామంలో ర్యాలీ నిర్వహించిన విడిసి కమిటీ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు కొంతమంది అగ్రకుల నాయకులు మాదిగల వద్ద కావాలని మాదిగ యువకులు రెచ్చగొట్టే విధంగా డీజే, పాటలు వేసుకుంటూ అధిక సౌండ్ పెట్టి డ్యాన్సులు చేసుకుంటూ మాదిగలు దూషించడం జరిగింది ఇట్టి విషయంలో మాదిగ యువకులు తక్కువ సౌండ్ పెట్టుకొని ఇక నుంచి వెళ్లిపోవాలని యువకులు వేడుకున్నారు కానీ వీడీసీ సభ్యులు గత శ్రీరామనవమి సందర్భంగా అగ్ర కులాలకు చెందిన వారు తిన్న ఇష్టాలను మాదిగలు తీసివేయ లేదంటూ మనసులో పెట్టుకొని మాదిగ యువకులు మరియు మహిళ అని చూడకుండా లంక జమున అనే మహిళపై మాదిగ అసభ్యకరంగా మాట్లాడుతూ.... దుర్భాషలాడుతూ మీరు మేము చెప్పినట్లు వినడం లేదు నీకు ఇంత అహంకారమా? మీరు మీ ఊరు నుండి మిమ్ములను వేలి వేస్తాం అంటూ గ్రామపంచాయతీ దగ్గరకు పిలిచి మాదిగ యువకులపై దాడి చేయడం జరిగింది. ఈ దాడిని ఎమ్మార్పీఎస్ జిల్లా పక్షాన ఖండిస్తున్నాం. ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఈ కేసును కాంప్రమైజ్ చేయాలి అని అక్కడ ఉన్నటువంటి కౌన్సిలర్ ని కోరడం జరిగింది అంటే ఎమ్మెల్యే అగ్రకులాలకు ఎంత కొమ్ముకాస్తున్నారు. ఈ సంఘటనే నిదర్శనం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై దాడులు కుల వివక్ష కొనసాగుతున్నది.



రాజ్యాంగం లోని హక్కులను రాజ్యాంగానికి విరుద్ధంగా ఎమ్మెల్యే పరిపాలన కొనసాగడం వల్లే దళితుల మీద దాడులు జరుగుతున్నాయి. రెడ్డిలు, అగ్ర కులాల నాయకులు తన రాజకీయ ఆధిపత్యాన్ని చెల్లించడం కొరకు మతాలను ప్రోత్సహిస్తూ దాడులను ప్రోత్సహిస్తున్నారు. ఇలాంటి దాడులు ఈ నియోజకవర్గంలో ఎందుకు జరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇలాంటి దాడులు మరొకసారి పునరావృతమైతే పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ని ఇక్కడికి తీసుకు వస్తావు మాదిగలకు దళితులకు అండగా ఎమ్మార్పీఎస్ నిలబడతామని ఏదైతే ఆరా పేట మాదిగ యువకులపై మరి మహిళ పై దాడి జరగడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆ కుటుంబాలకు అండగా నిలబడతాం ఒకవేళ నిందితులను వెంటనే రిమాండ్ పంపాలి డిఎస్పి పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితులను రిమాండ్ పంపాలని ఎమ్మార్పీఎస్ జిల్లా పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

ఈ సమావేశంలో ఎమ్మార్పీ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ రాష్ట్ర నాయకులు మాట్ల బుచ్చయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ యువసేన జిల్లా ఇంచార్జ్ బొల్లె అనిల్ మాదిగ, ఆరపేట మాదిగ కుల సంఘ సభ్యులు ఆరపేట లంక జనార్ధన్, లంక సాయన్న, అంతడుపుల అశోక్, నల్ల నరసయ్య, నల్ల దేవయ్య, లంక పాపయ్య, మోతే శ్రీనివాస్, నల్ల హరిప్రసాద్, నల్ల అనిల్, లంక జగదీష్, లంక నరేష్, లంక మనోజ్, నల్ల అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### జడ్పీ చైర్ పర్సన్ వసంత

### అవుట్ పేషంట్స్‌ను పెంచాలి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల ఏప్రిల్ 21 (ప్రజామంటలు):** జగిత్యాల జి.ప్ర.ప., కార్యాలయములో విద్య, వైద్యం, సాంఘిక సంక్షేమం, స్త్రీ మరియు శిశు సంక్షేమం వ్యవసాయం, గ్రామీణభివృద్ధి, పనులు మరియు ప్రణాళిక మొదలగు స్థాయి సంఘ సమావేశములు దావ వసంత చైర్ పర్సన్ అధ్యక్షతన, బత్తిని అరుణ (సాంఘిక సంక్షేమం) మరియు పి. ప్రశాంతి (స్త్రీ, శిశు సంక్షేమం) గారల అధ్యక్షతన నిర్వహించబడినవి. ఇట్టి స్థాయి సంఘ సమావేశములలో జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ , జిల్లా పరిషత్ సభ్యులు నాగం భూమయ్య డీ లావణ్య రామ్మోహన్ రావు జలంధర్ మనోహర్ రెడ్డి మహేష్ జడ్పి కోఆప్షన్ షేక్ అంజాద్ మరియు ఆయా స్థాయి సంఘాలకు సంబంధించిన అధికారులు హాజరైనారు.

విద్య మరియు వైద్యం స్థాయి సంఘంలో గౌరవ జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ.... జగిత్యాల జిల్లా ప్రధాన ఆసుపత్రిలో అవుట్ పేషంట్ బాగా పెంచాలని అవుట్ పేషంట్ పెంచటానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ.... జగిత్యాలలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం సంతోకరమని తెలిపారు. ముఖ్య మంత్రి కె. చంద్రశేఖర్ రావు పాఠశాలలో నాణ్యమైన మౌలిక సదుపాయాలు మన ఉరు-మన బడి కార్యక్రమం ద్వారా అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు మంజూరి చేయబడిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేసి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. వ్యవసాయం గురించి మాట్లాడుతూ... రైతులు ఆధునీకరణ వ్యవసాయం పట్ల శ్రద్ధ కనబరిచి ముందుకు వెళ్ళాలని తెలిపారు. ప్రతి గ్రామంలో కమిటీ ఏర్పాటు చేసుకుని గ్రామాలలో బాల్య వివాహాలు, మాదక ద్రవ్యాల పైన దృష్టి చూపాలి. సఖి కార్యక్రమం ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది. సాంఘిక సంక్షేమం స్థాయి సంఘంలో మాట్లాడుతూ.... గౌరవ సాంఘిక శాఖ మాత్యులు కొప్పుల ఈశ్వర్ కార్యక్రమం, హరిత హారం, పల్లె ప్రకృతి వానలు, దంపింగ్ యార్డులు, వైకుంట దామములు, బృహత్ పథకములు మొదలగు పతకములను గ్రామాలూ పచ్చదనంతో శుబ్రంగా వుండాలనే



జిల్లాలో అర్హులైన యస్సీ లబ్దిదారులకు ప్రయోజనం చేకూరే స్కీములు మంజూరి చేయుంచడం మరియు జనహితం కార్యక్రమం ద్వారా కెనాల్ లను శుభ్రపరిచే పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఆయా విభాగములో గల అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా పూర్తీ చేసి ప్రజలకు సౌకర్యముగా కలిగే విధంగా చర్యలు గైకొనాలని చైర్ పర్సన్ ఆదేశించినారు.

తెలంగాణ ప్రభుత్వం కె. చంద్రశేఖర్ రావు ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి సంకల్పంతో పూర్తీ చేయడం జరిగింది.

మే నెలలో నిర్వహించే పల్లె ప్రగతి కార్యక్రమం పనులు ప్రణాళిక తయారు చేసి గ్రామాలలో పారిశుధ్యము పనులను నిర్ణీత గడువులోగా పూర్తగునట్లు సిద్దంగా ఉండాలని చైర్ పర్సన్ ఆదేశించినారు. రహదారులు మరియు భవనములు విభాగముచే చేపట్టబడుచున్న పనులు గత కొంత కాలంగా అసంపూర్తిగా ఉన్నందున విచారం వ్యక్తం చేస్తూ త్వరితగతిన పనులు పూర్తీ చేయాలనీ అధికారులను ఆదేశించినారు.

# కొత్త చట్టంతో స్థానికులకే 75శాతం ఉద్యోగాలు

### మన పారిశ్రామక విధానం దేశానికి ఆదర్శం

### గగ్రాసిమ్ సంస్థను ప్రారంభించిన సిఎంజగన్

### కాలుష్యానికి దూరంగా పరిశ్రమ ఏర్పాటు

### కుమారమంగళం బిర్లాను అభినందించిన సిఎం జగన్

**రాజమండ్రి,ఏప్రిల్21:** ఆంధప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టం వల్ల పరిశ్రమల్లో స్థానికులకే 75 శాతం ఉపాధి అవకాశాలు దక్కనున్నాయని ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. తమ పారిశ్రామక విధానం దేశానికి ఆదర్శమని తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురంలో రూ. 2,470తో నెలకొల్పనున్న గ్రాసిమ్ ఇండస్ట్రీ ప్రైవేట్ కంపెనీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశల్లో రూ.2,470 కోట్ల పెట్టుబడితో నిర్మిస్తున్న ప్రాజెక్టుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2, 450 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కనున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో పరిశ్రమలు నెలకొల్ప డానికి పారిశ్రామకవేత్తలు ముందుకు వస్తున్నారని వెల్లడించారు. అప్పటి ప్రభుత్వం ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని హడావుడిగా పరిశ్రమ ఏర్పాటుకు సమస్యలు పరిష్కరించకుండా సంతకాలు చేసిందని తెలిపారు. వైసీపీ అధికారంలో వచ్చిన తరువాత పరిశ్రమల స్థాపనకు ఎలాంటి అడ్డంకులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుని అనుమతులు ఇస్తుందని వివరించారు. గ్రాసిమ్ ఇండస్ట్రీ నెలకొల్పితే స్థానికులకు ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టాలు వస్తాయన్న బాధతో చేపట్టిన ఆందోళన కార్యక్రమాల వల్ల పోలీసులు 131 మందిపై నమోదు చేసిన కేసులను ఉపసంహరిస్తున్నామని ప్రకటించారు. ఇందుకోసం జీవో నంబర్ 321ను ఇవాళే విడుదల చేశామని జగన్ వెల్లడించారు. ఆదిత్య బిర్లా గ్రూప్ ఛైర్మన్ కుమార మంగళం బిర్లా, గ్రాసిమ్ ఇండస్ట్రీస్ కంపెనీ ప్రతినిధులకు, ప్రజా ప్రతినిధులకు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు అభినందనలు తెలిపారు.వేదికపై ఉన్న కుమార మంగళం బిర్లా గురించి, ఆదిత్య బిర్లా గ్రూప్ గురించి నాలుగు మాటలు చెప్పాలంటే... దేశవ్యాప్తంగా రూ.6 లక్షల కోట్ల మార్కెట్ విలువ, దాదాపుగా 1 లక్షా 40 వేల మందికి ఉద్యోగాలు కల్పించిన మంచి వ్యక్తి, మంచి పారిశ్రామికవేత్త అన్నారు. ఇలాంటి వాళ్లు ఇక్కడికి రావడం, మన ప్రభుత్వం మీద మరింత నమ్మకం చూపిస్తూ అడుగులు ముందుకు వేయడం రాష్ట్రానికి మంచి పరిణామాల కింద తోడవుతాయన్నారు. రాష్ట్రంలో 75 శాతం ఉద్యోగాలన్నీ కూడా కచ్చితంగా స్థానికులకే ఇవ్వాలని ఒక చట్టాన్ని తీసుకొచ్చాం. ఇలాంటి చట్టం తీసుకొచ్చిన నేపథ్యంలో ఉద్యోగాలు రావాలంటే ఇలాంటి పెద్దవాళ్లు అడుగులు ముందుకువేయాలి. వీళ్లు చూపిస్తున్న ఈ చొరవ దేశంలో మిగిలిన వారికందరికీ గొప్ప ముందడుగు అవుతుంది. ఇవాళ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని జగన్ అన్నారు. ఎన్నికలకు కేవలం 2 నెలల ముందు మాత్రమే అప్పటి ప్రభుత్వం ఈ ప్రాజెక్టును గ్రాసిమ్ సంస్థకు అప్పగిస్తూ సంతకాలు చేసింది. ఆ తర్వాత ప్రాజెక్టుకు ఇంతకు ముందున్న సమస్యలు అలాగే కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వ పెద్దలు సంతకాలు చేసారు కానీ సమస్యలు పరిష్కారం చేయలేదు. సమస్యలు పరిష్కారం కాకుండా సంతకాలు చేస్తే పరిశ్రమ రాదు అన్న కనీస ఆలోచన కూడా లేకుండా అడుగులు ముందుకు వేశారు. ఆ తర్వాత మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిజంగానే ఇక్కడ సమస్యలు ఉన్నాయి. వీటిని పరిష్కరిస్తూ... ఒక మార్గం చూపించి ఈ పరిశ్రమ ఇక్కడ పెట్టించగలిగితే వేల కోట్ల రూపాయులు పెట్టుబడులు రావడమే ఒప్పించామని వివరించారు. ఇవన్నీ రకరకాల పద్ధతిలో ఇన్‌కార్పొరేట్ చేసి, భయాలకు తావిచ్చే పరిస్థితి ఈప్రాజెక్టులో లేకుండా చేసిన పిమ్మట... 75 శాతం ఉద్యోగాలన్నీ స్థానికులకే రావాలని మనం చేసిన చట్టాన్ని కూడా వివరించాం. చట్టంలో ఉన్న సారాంశం ప్రకారం 75 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇచ్చేటట్టు ఒప్పించాం. కాబట్టి ఈ ప్రాజెక్టు వల్ల మంచి జరుగుతుంది. ప్రాజెక్టు వల్ల వచ్చే సీఎస్ఆర్ ఫండ్స్ కూడా చుట్టుపక్కల గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్న ఆలోచనతో అడుగులు వేశామని అన్నారు. దేశంలోనే కాస్టిక్ సోడా ఉత్పత్తిలో ఏకైక అతిపెద్ద యూనిట్ ఇది.



కాకుండా.. దాదాపుగా 2500 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయన్న మంచి ఆలోచనతో ఆ సమస్యలన్నీ అధిగమించేందుకు పరిష్కారం చూపుతూ అడుగులు వేశామని వివరించారు. ఈ పరిశ్రమ వస్తే గ్రామం కాలుష్యమవుతుందన్న భయాల నేపథ్యంలో... కేప్టివ్ థర్మల్ ప్లాంట్ వినియోగంలోకి వస్తే దానివల్ల ఈ భయాలు ఇంకా ఎక్కువవుతాయని అనుకున్న పరిస్థితుల్లో కేప్టివ్ థర్మల్ పవర్ ప్లాంట్ పెట్టకూడదని ఆదిత్యా బిర్లా గ్రూప్ యాజమాన్యాన్ని కూడా ఒప్పించామన్నారు. అది కాకుండా పారిశ్రామిక వ్యర్థ పదార్థాలన్నీ వదిలేస్తే.. నీరు కలుషితమయ్యే విషయంలో కూడా స్థానికులకు రకరకాల ఆందోళనలు, భయాలు ఉన్న వాతావరణం గతంలో చూశాం. దానిని కూడా అధిగమించేందుకు టెక్నాలజీలో కూడా ఏకంగా మార్పులు చేశామన్నారు. గతంలో ఇదే ప్లాంటుల్లో ఉన్న టెక్నాలజీ మెర్క్యురీ మెంబ్రేన్ ద్వారా ఉత్పత్తి అయ్యే పాత పరిస్థితిని మార్పు చేసి ఎలక్ట్రాలసిస్‌లో కూడా మెరుగైన విధానాన్ని క్రోడీకరించి కాలుష్యానికి ఏమాత్రం అవకాశమివ్వని విధంగా అడుగులు ముందుకు వేశామన్నారు. జీరో లిక్విడ్ వేస్ట్ అనే విధానాన్ని తీసుకుని... లిక్విడ్ వేస్ట్ డిశ్చార్జ్ అనేది ఎక్కడా ఉండకూడదని, ఆ విషయాన్ని కూడా చెప్పి యజమాన్యాన్ని ఆసియాలో అత్యాధునికమైన ప్లాంట్ ఇది. భవిష్యత్తులో అనుబంధ రంగ పరిశ్రమల ఏర్పాటుకు కూడా ఇది దోహదపడుతుంది. గ్రాసిమ్ ఇండస్ట్రీస్, కుమార మంగళం అపార అనుభవం, పరిచయాలు ఆంధ్రప్రదేశ్ ఎదుగుదలకు కచ్చితంగా తోడ్పడతాయని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వామి కావాలని, రాష్ట్రానికి రాయబారిగా, గర్వకారణంగా నిలబడాలని ఆశిస్తున్నాను. ఇది దేశం నలుమూలల నుంచి రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడానికి ఉపయోపడుతుందని భావిస్తున్నాను. ఈ సందర్భంగా కుమార మంగళం బిర్లాకు, గ్రాసిమ్ ఇండస్ట్రీస్‌కు నా శుభాకాంక్షలు. మీకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏ సహకారం అవసరమైన అందించడానికి మేం సిద్ధంగా ఉన్నామన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరుతున్నాను.

ఈ పరిశ్రమ వల్ల మంచి జరగాలని ... ఈ ప్రాజెక్టు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. దేవుడ్ని ప్రార్థిస్తున్నాను అని సీఎం వైయస్.జగన్ తన ప్రసంగం ముగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అమర్‌నాథ్‌తో పాటు ఇండస్ట్రీకి చెందిన యాజమాన్య సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సిఎంను కుమారమంగళం బిర్లా క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఆయనకు సిఎం ప్రత్యేక విందు ఇచ్చి అభినందించి సత్కరించారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com